కృష్ణాజలాల పున:పంపిణీని వ్యతిరేకించాల్సిందే

విశాలాంధ్ర-వేంపల్లె: కృష్ణాజలాల పున:పంపిణీనికి అందరూ వ్యతిరేకించాల్సిందేనని పీసీసీ మీడియా చీఫ్ తులసిరెడ్డి, సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు వెల్లడించారు. వేంపల్లెలో ఈ నెల 18వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో కడపలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను శనివారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు బచావత్ ట్రిబ్యునల్ 811 టీఎంసీల కృష్ణాజలాలను కేటాయించిందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలలు, తెలంగాణు 299 టీఎంసీలు కేటాయించారన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణాజలాల వివాదం రాజేసి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు బిజెపి పావులు కదుపుతోందన్నారు. అందుకు అనుగుణంగా కృష్ణాజలాల పున:పంపిణీపై కేంద్రం గెజిట్ చేసిందన్నారు. ఇదే అమలైతే తెలంగాణ అనుమతులు లేకుండా చేపట్టిన ప్రాజెక్టులలన్నీ సక్రమంగా తయారవుతా యన్నారు. దీని వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు నరసింహారెడ్డి, అమర్‌నాథరెడ్డి, సాంబశివారెడ్డి, ఉత్తన్న, సీపీఐ నాయకులు కొత్తకాల్వ బ్రహ్మం, బత్తల మల్లేష్, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

అంకాలమ్మ దేవతకు శరన్నవ రాత్రుల శోభ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో వెలసిన అంకాలమ్మదేవతకు శరన్నవ రాత్రుల శోభ సంతరించుకోనుంది. ఆదివారం నుంచి దసరా ఉత్సవాలను నిర్వహించేందుకు అటు పాలక వర్గం ఇటు దేవాదాయశాఖ కసరత్తు ప్రారంభించారు. ఆదివారం ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారు వివిధ దేవతామూర్తుల ఆకృత్తులలో రోజుకో ఒక అలంకారం చొప్పు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆదివారం తొలిరోజు దీక్షాబంధని, 16వ తేదీ మోహినీదేవి, 17న పార్వతీదేవి, 18న మీనాక్షీదేవి, 19న ధనలక్ష్మి, 20వ తేదీన సరస్వతీదేవి, 21న గజలక్ష్మి, 22వ తేదీన మహిషాసురమర్దని, 23వ తేదీన విజయలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తారని, భక్తాదులు విశేష సంఖ్యలో దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని దేవస్థానం కమిటీ సభ్యులు కోరారు.

కరీముల్లాకు పలువురి అభినందనలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన షేక్ కరీముల్లాను పలువురు అభినందించారు. శనివారం పూలమాలలు, దుశ్శాలువలతో కరీముల్లాను ఘనంగా సత్కరించారు. డైరెక్టర్ హోదాలో జిల్లాలోని వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలని స్థానిక పురపాలిక 12వ వార్డు వైసీపీ ఇన్‌ఛార్జి యూనస్‌తో పాటు పలువురు ఆకాంక్షించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి ప్రజాసేవకు పునరంకితం కావాలని వారు కోరుకున్నారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ పార్టీ అధిష్టానం, ఎర్రగుంట్ల పట్టణ ప్రజల ఆకాంక్షల మేరకు తన పదవీ బాధ్యతలను నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. అనంతరం కడపలో జరిగిన వక్ఫ్‌బోర్డు చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారానికి ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి హాజరై చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలపడంతో పాటు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీకి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ షర్ఫుద్దీన్, ఫకృద్దీన్, అబ్దుల్ సత్తార్, నన్నేబాష, ఖాదర్‌వల్లి, మగ్బుల్‌బాష తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి: డాక్టర్ అభిషేక్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని వైసీపీ వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభిషేక్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో శనివారం ప్రారంభమైన జర్నలిస్టుల రాష్ట్రస్థాయి షటిల్ టోర్నమెంటు పోటీలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కోసం ఎంతో దోహదపడతాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు పులివెందుల ఇండోర్ స్టేడియం వేదిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టుల క్రీడాపోటీలకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని స్పష్టంచేశారు. ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో రాష్ట్రస్థాయి జర్నలిస్తుల క్రీడాపోటీలు నిర్వహించడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ చిన్నప్ప, క్లస్టర్-1 కన్వీనరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలరు పార్నపల్లె కిశోర్, వేంపల్లె సర్పంచు ఆర్ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు కడియాల లక్ష్మీనారాయణ, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు ట్రిబుల్‌ఐటీ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ట్రిబుల్‌ఐటీ విద్యార్థులు ఎంపికైనట్లు డైరెక్టరు సంధ్యారాణి తెలిపారు. కడప నగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో తమ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపారన్నారు. దీంతో రాష్ట్రస్థాయి పోటీలకు కూడా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలోనూ అత్యంత ప్రతిభ చూపాలని ఆమెతో పాటు ఏవో రామభూపాల్‌రెడ్డి, పివి వెంకటరమణారెడ్డి, శంషాద్‌బేగం, బాల ఓబయ్యలు ఆకాంక్షించారు.

విద్య, ఉపాధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి వీడాలి: యూత్ కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్య, ఉపాధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వేడాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ పేర్కొన్నారు శనివారం కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా యువకులు ఉన్న దేశంగా భారతదేశ ఉంది. కానీ నేటి యువతరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకు తగ్గ ఉద్యోగాలు ఇవ్వక, పరిశ్రమలను ఏర్పాటు చేయక, యువత నిరుద్యోగులగానే ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలం చెందాయి అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఇప్పటి వరకు ఉద్యోగాల ఒసే ఎత్తకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటు గద్దలు అయిన అదానీ, అంబానీ లకు దొచిపెడుతున్నరు. ఆంధ్ర రాష్ట్రానికి హోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టారన్నారు. విభజన హామీలలో ప్రధానం కడప ఉక్కు అది అతిలేదు గతిలేదు చావు కబురు చల్లగా చెప్పినట్టు పార్లమెంటులో సాధ్యం కాదన్నారు. మన రాష్ట్రంలో పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఊరూరా తిరుగుతూ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేస్తానన్నాడు. కానీ ఇంతవరకు ఏ ఒక్క పోస్టు భర్తీ చేయలేదు కేవలం వాలంటీర్ల పోస్టతోనే సరిపెట్టి ఇవే ఉద్యోగాలని యువతను మభ్యపెడుతున్నారన్నారు. ఇంతవరకు ఒక్క డీఎస్సీ కూడా లేదు గ్రూప్స్ నోటిఫికేషన్ లేదు, కొత్త జాబ్ క్యాలెండర్ లేదు. రాష్ట్రంలోని యువత నిరుత్సాహంతో ఉద్యోగాలు రావు అన్న భ్రమలోకి వచ్చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అర్థమయ్యేలా యువతను విద్యార్థులను కలుపుకొని పోరాటాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ అధ్యక్షుడు కొమ్మది శ్రీ సాయి, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబు మంజునాథరెడ్డి, కొమ్మది గణేష్, సుమంత్ కుమార్, అశ్విత్, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

తుది శ్వాస వరకు పేదలకు అండగా ఉంటా

జామియా నూరుల్లా మదరసా ఇస్లామిక్ ట్రస్ట్ డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : నా తుది శ్వాస వరకు పేదలకు దానధర్మాలు చేస్తూనే ఉంటూ వారికి అండగా ఉంటానని జామియా ఇస్లామిక్ నూరుల్లా మదరస టిస్ట్ నిర్వాహకులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ అన్నారు. శనివారం నాడు ఒంటిమిట్ట సిద్ధవటం నందలూరు మండలాలకు చెందిన ఇమామ్, మోజోన్లకు, మరియు కుల మతాలకు అతీతంగా వృద్ధులకు, వికలాంగులకు, రోగులకు, ప్రతినెల ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు వారికి ఆహార ధాన్యాలు కూరగాయలు పండ్లు, రోగులకు ఆయుర్వేద మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మదరసా నిర్వాహకులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ అల్ల (దేవుని) దయవల్ల మదరసా అభివృద్ధికి కొందరు మహనీయులు అందజేసే ఆర్థిక సహాయం కారణంగా పేదలకు ప్రతినెల పింఛన్ రూపంలో నగదు ధానం అందజేయడం జరుగుతూ ఉందని అన్నారు. నేటి సమాజంలో యువకులు యాంత్రిక జీవనానికి అలవాటు పడి సెల్ ఫోన్లలో ఇంటర్నెట్ కల్చర్‌కు బానిస అయ్యారని మంచిని పక్కనపెట్టి చెడును ఆస్వాదిస్తూ వారి బంగారు భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని దీన్ని ప్రభుత్వాలు నియంత్రించకపోతే యువత బంగారం లాంటి భవిష్యత్తు అంధకారంలోకి జారుకుంటారని ప్రతి ఒక్కరూ దైవం కోసం మంచి పనులు చేస్తూ పొరుగువారికి ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మద్రాసాలో వందలాది మంది విద్యార్థిని విద్యార్థులకు, మంచి విద్యాబుద్ధులు నేర్పి పండితులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, వృద్ధులు, వికలాంగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మదరసా ట్రస్టు బోర్డు మెంబర్ షఫీ, జాఫర్, అబ్దుల్లా, బిలాల్, మౌజన్‌లు, ఇమామ్‌లు, నిరుపేదలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అక్టోబర్ 18న కడపలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

కృష్ణా జలాల పునః పంపిణీ చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాయలసీమపై ప్రభావం

గోడపత్రాల విడుదలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు -హాజరుకానున్న రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర-కడప బ్యూరో : కృష్ణా జలాల పునః పంపిణీ చేస్తూ గజట్ నోటిఫికేషన్ విడుదల ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాయలసీమపై ప్రభావం అంశంపై ఈనెల 18న కడపలో జరుగు రాష్ట్ర ప్రాజెక్టుల సదస్సును జయప్రదం చేయాలని, ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, టిడిపి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు ఎంఏ గఫూర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎన్.తులసి రెడ్డి సాగునీటిపారుదల రంగ నిపుణులు బొజ్జ దశరథ రామిరెడ్డి తదితర రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన గోడపత్రాల విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది నీటి వివాదాలపై ఏర్పాటయిన భచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టియంసిలు, మహారాష్ట్రకు 585 టియంసిలు, కర్ణాటకకు 734 టియంసిలను ఆయా రాష్ట్రాలు ప్రాజక్టుల వారిగా వినియోగించుకుంటున్నాయి. ట్రిబ్యునల్ కల్పించిన మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమయిన ఆంధ్రప్రదేశ్ వినియోగించుకోకుండానే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వచ్చి మిగులు జలాలను 448 టియంసిలుగా లెక్కగట్టి మూడు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసి మిగులు.. జలాలమీద నిర్మితమవుతున్న గాలేరు-నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, వెలిగొండ ప్రాజక్టుల భవిష్యత్ అందకారంలోకి నెట్టిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి పిటీషన్ దాఖలు చేసింది, కోర్టులో వ్యాజ్యం నడుస్తుండగానే కర్ణాటక ఎన్నికల్లో లబ్దిపొందాలన్న రాజకీయ స్వార్థంతో బిజెపి అనుమతుల్లేని ఎగువ భద్రకు జాతీయ హోదా కల్పించి కేంద్రబడ్జెట్లో నిధులు కేటాయించింది. త్వరలో తెలంగాణాలో ఎన్నికలు జరగబోతున్నందువల్ల మరోమారు రాజకీయ లబ్దికోసం తెలంగాణా ప్రభుత్వ డిమాండ్కు అనుగుణంగా ఏ.పి ప్రయోజనాలను మంటగలిపేందుకు కృష్ణానది జలాల వివాదంపై తెలంగాణా - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకే పరిమితం చేస్తూ 2023 అక్టోబర్ 4న మోదీ అధ్యక్షతన కేంద్రమంత్రివర్గం పునఃపంపిణీ బాధ్యతలను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు అదనపు బాధ్యతలు కట్టబెట్టి కుట్రకు పాల్పడుతుంటే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజక్టులను యుద్ధ ప్రాతిపధికన పూర్తి చేసి నికర జలాలు కేటాయించాలి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీటి సాధనకై సిపిఐ చేపట్టిన దశలవారి పోరాటంలో భాగంగా కడపలో సదస్సు జరగబోతున్నది. నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమలో నీటి పారుదలా ప్రాజక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించి కరువు నుండి శాశ్వతంగా విముక్తి చేసి తన తండ్రి ఆశయాలను నెరవేరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేసి అదనంగా ఒక్క ఎకరా అయకట్టుకు నీరు అందించలేకపోయారు. రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయకపోగా కేంద్రంలో ఉన్న బిజెపి రాయలసీమ రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నా ట్రిబ్యునల్ కేటాయింపులకు విరుద్ధంగా ఎగువ రాష్ట్రాలు అనుమతిలేని అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినా, రాయలసీమ రైతాంగ ప్రయోజనాలు మంటగలిసిపోతున్నా పల్లెత్తు మాట మాట్లాడటం లేదు. స్వాతంత్ర్యానికి పూర్వం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి భాష ప్రాతిపదికన రాష్ట్రాల సాధనకోసం సాగిన ఆంధ్ర రాష్ట్రసాధనోద్యమంలో రాయలసీమ ప్రజానీకం పాల్గొనాలంటే రాయలసీమకు రాష్ట్ర రాజధాని, కృష్ణానీటి కేటాయింపుల్లో ప్రాధాన్యత కల్పించాలని 1937లో పెద్దమనుషులు చేసుకున్న శ్రీబాగ్ ఒడంబడిక అమలుకు నోచుకోలేదు. 1951లో కృష్ణా - పెన్నార్ (సిద్దేశ్వరం అలుగు) ప్రాజక్టు అనుమానాలు, అపోహలతో అటకెక్కించబడింది. 1953లో కర్నూలులో ఉన్న రాష్ట్ర రాజధాని 1956లో హైదరాబాద్ కు మార్చబడింది, బళ్ళారి కర్ణాటకలో కలవడం వల్ల తుంగభద్ర జలాశయాన్ని కోల్పోవలసి వచ్చింది. నీటి వివాదాలపై ఏర్పాటయిన భచావత్ ట్రిబ్యునల్ వల్ల నికర జలాలు కోల్పోయాము, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వల్ల మిగులు జలాలు కూడా కోల్పోయే ప్రమాధం ఏర్పడింది అని, కృష్ణా జలాల పునః పంపిణీ పేరుతో మరో మారు రాష్ట్రానికి రాయలసీమకు అన్యాయానికి తలపెట్టే బిజెపి వైసిపి విధానాలపై జరుగు రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.వెంకటశివ, సుబ్రహ్మణ్యం, జి.వేణుగోపాల్, బాదుల్లా, మద్దిలేటి, కొత్త కాలువ, బ్రహ్మం, భాగ్యలక్ష్మి, శంకర్ నాయక్, పకీరప్ప పాల్గొన్నారు.

నేటి నుండి దేవిశరన్నవ రాత్రుల మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: దేవిశరన్నవ రాత్రులకు ముస్తాబుఅయిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి మఠం ఆయన మనువరాలైన జగన్మాత ఈశ్వరిదేవి మఠంలో కూడ ఏర్పాట్లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ప్రాంగణం అంతా సుందరంగా తీర్చిదిద్దారు. ఈనెల 15వ తేది నుండి 25వ తేవి వరకు 11రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. భక్తులు కోసం ప్రత్యేక ఏర్పాట్లను దేవస్థానం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజి ఆదేశాల మేరకు దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, ఈశ్వరిదేవి ఆలయం మఠాదిపతులు వీరశివకుమార్ స్వామి వారి ఆదేశాలతో ఆలయ కార్యనిర్వాహకుల అధికారి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ముఖ్యంగా భక్తులు శమీపూజోత్సవం కనుల పండగగా జరుగుతుంది. శ్రీమాత గోవిందమాంబసమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మనువరాలైన శ్రీఈశ్వరిదేవి అమ్మవారి ఉత్సవాలు విగ్రహాలను మఠాల నుండి భక్తుల మధ్య అంగరంగ వైభవంగా జమ్మిచెట్టు వరకు ఊరేగింపుతో బాణాసంచాలు, మంగళవాయిద్యాలతో ప్రత్యేక శేషపూజలు చేసాకతరు. ఈ కార్యక్రమానికి భక్తులు అతి భారీ సంఖ్యలో పాల్గొంటారు. మఠంలో పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరబోగవసంత వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఉత్సవాలను నిర్వహించారు. 22వ తేదిన దుర్గాష్టమి రోజున ఉదయం సుప్రభాత సేవలు, అభిషేకాలు, రాత్రికి అష్టమ అఖండస్థాపనం, 24వ తేదిన విజయదశమిని పురస్కరించుకొని ఉదయం నుండి ప్రత్యేక పూజలతో పాటు సాయంత్రం శమీపూజోత్సవం, రాత్రికి కలశోత్సవం, 25వ తేదిన మధ్యాహ్నం మహాప్రసాద వినియోగం, అఖండ ఉద్యాసనం, రాత్రికి ఆయుధ పూజ, బలిహారనవ కార్యక్రమాలను నిర్వహిస్తారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వాముల కృపకు పాత్రులు కావాలని మఠం యాజమాన్యం ప్రేమతో ఆహ్వానిస్తుంది. ఈశ్వరిదేవి మఠంలో జగన్మాత శ్రీఈశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక నవరాత్రి ఉత్సవాలు ప్రతిరోజు సుప్రభాత సేవలు, అభిషేకాలు, గణపతి పూజ17వ తేదిన, గాయత్రి దేవి 18న, మహాలక్ష్మి దేవి 21న, సరస్వతి దేవి22న, దుర్గాదేవి 23న, మహిషాసుర మర్ధిని అలంకరణలో ఆశీస్సులతో తులకు అవయవిస్తారు. 24వ తేదిన విజయదశమిని పురస్కరించుకొని శమీపూజోత్సవం, 25న మహాప్రసాద వినియోగం, బలిహరణం కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదేవిధంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో దేవి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రతిరోజు సుప్రభాత సేవలు, అభిషేకాలు అంగరంగా వైభవంగా ఆలయ కమిటి చైర్మెన్ బన్నూరి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఆర్యవైశ్యస్థులు కుటుంబసమేతంగా ప్రతిరోజు కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతారు.

ఆటో డ్రైవర్లకు ఈ చలానాలు రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లి: రాష్ట్ర వ్యాపితంగా ఆటో కార్మికులకు ఇబ్బంది కలిగించే పోలీసు ఈ-చలానాలు రద్దు చేసి ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కురబలకోట మండలం అంగళ్ళు లో ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ తంబళ్ళపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.సలీం భాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరుతూ చేపడతామన్న ఆందోళనలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత ఉద్యమాలపై ఉక్కు పాదం మోపడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని భారీగా పెనాల్టీలు పెంచే జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని ఆటో మోటార్ వాహనాల పై ఉన్న పెండింగ్ లో ఉన్న పోలీస్ ఈ చలనాలు రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పేరుతో సంవత్సరానికి 10 వేల రూపాయలు ఇస్తూ మరో వైపు ఇన్సూరెన్స్, ఎఫ్. సి. పోలీసు ఈ చలానాలు పేరుతో ట్యాక్స్ పేరుతో ఆటో డ్రైవర్ల నుంచి విపరీతంగా ధరలు పెంచి దోపిడీ చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.ఏఐటీయూసీ తంబళ్ళపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు సలీం భాష ఆటో నడుపుతున్న ప్రతి ఆటో డ్రైవర్ కు వాహనమిత్ర పథకం వర్తించే విధంగా చూడాలని, ఆటోలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 18న మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో ఆటో వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు లోకనాథ, మక్బూల్ సాహెబ్, సయ్యద్ భాషా, ఖాదర్ వలీ,బావాజీ,మౌళాళి, శేఖర్, మనోహర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం పై ఆందోళనగా ఉంది

టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పై ఆందోళనగా ఉందని ,ఆయనకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం ,ప్రకాష్ నగర్ కొత్తపేట రోడ్డులో,శివరామ ఆలయ ప్రాంతంలలో నేను సైతం బాబు తోనే లి అని ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి గారు . బాబు తోనే నేను కరపత్రాలను 250 కుటుంబాలకు పంపిణీ చేస్తూ చంద్ర బాబు గారి ని అక్రమంగా అరెస్ట్ చేసిన విధానాన్ని ప్రజలకు వివరిచడం జరిగింది . అంతేకాక ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి 3 రోజులుగా జైలుకే పరిమితం చేసిన జగన్ రెడ్డి అక్కడ కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇబ్బందులకు గురి చేయడము దుర్మార్గపు చర్య అని రమేష్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతము వైసిపి వారు పైపెచ్చు జైల్లో విలాసాలు కావాలా అంటూ చంద్రబాబు నాయుడు గారిపై అవహేళన మాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 40 ఏళ్లకు పైగా రాజకీయ జీవితం 14 ఏళ్ళ సీఎంగా పనిచేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్టు చేయడమే కాకుండా సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెడతారా అని ప్రశ్నించారు. రాబోయే ఎలక్షన్స్ లో కచ్చితంగా ఈ వైఎస్ఆర్సిపి కి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్య క్రమం లో పట్టణ అధ్యక్షుడు బొనమల ఖాదర్ వలీ, హుస్సేన, జావీద్ (మాసాపెట్) మస్తాన్, ఇలియాజ్ హాజి మంచూర్, గంగాధర (ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్) శివారెడ్డి, రషీద్ జాఫర్ చలపతి, మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

దూదేకుల ముస్లిం సింహగర్జన

రాష్ట్ర నూర్ బాష్ ముస్లిం సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందాదుల్లా

విశాలాంధ్ర- పీలేరు:- గుంటూరులో ఈనెల 29న ఆంధ్రప్రదేశ్ నూర్ బాష్ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్యాక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని నూర్ బాష్ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందాదుల్లా పిలుపు నిచ్చారు. రాష్ట్ర జనాభాలో ఏడు శాతం ఉన్న నూర్ బాష్ ముస్లిం సంక్షేమానికి అన్ని రంగాల్లో హక్కులు కల్పించాలని ప్రభుత్వాలు మారినా, తరాలు మారినా ఎక్కడ వేసినగొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్నామని అన్నారు. రాష్ట్రంలో రెండు,మూడు శాతం ఉన్న వారుకూడా చట్టసభల్లో ఉండి రాజకీయాల్లో చలామణి అవుతున్నారని, 30లక్షలకు పైగా జనాభా ఉన్న మాకు ఏ రాజకీయ పార్టీ అవకాశం కల్పిస్తే ఆపార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని అన్నారు.దూదేకుల హక్కుల కోసం చట్టసభల్లో దూదేకుల సంఘాలకు ప్రవేశం కోసం తలపెట్టినటువంటి దూదేకుల సింహగర్జన జరగనుంది సింహగర్జనను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి ఇందాదుల్లా తెలిపారు. ఈ మేరకు స్థానికంగా తమ నివాసంలో వారు మాట్లాడుతూ ఈనెల 29న గుంటూరులో ఆంధ్ర ముస్లిం కాలేజ్ లో సింహగర్జన బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి సంబంధించిన కరపత్రాలు వ విడుదల చేయడం జరిగింది. అలాగే స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నూర్ భాషా దూదేకుల కులానికి ఏ రాజకీయ పార్టీ చట్టసభల్లో అవకాశం కల్పించలేదని అలాగే వచ్చే 2024 ఎన్నికల్లో తప్పనిసరిగా అన్ని రాజకీయ పార్టీలు తమ కులానికి అవకాశం కల్పించాలని కోరుతూ ఈ సభకి 29న రాష్ట్ర నలుమూలల నుండి దూదేకుల నూర్ భాషా సోదర సోదరీమణులు ఏకమై మన ఉనికిని చాటాలని కోరారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులేసు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కే షఫీ అలాగే అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్ ఇమాములు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కె అమీర్ భాష రాయచోటి ప్రెసిడెంట్ ఖాదర్ జి.ఫజులుల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు యువజన సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా నాయకులు ఫజులుల్లా డైరెక్టర్ జిల్లా వర్క్ బోర్డ్ మరియు నాయకులు రామ్ తుల్లా మస్తాన్ హుస్సేన్ మరియు కరీముల్లా పాల్గొన్నారు.

సీఎం దృష్టికి నాయీబ్రాహ్మణుల సమస్యలు

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌:రెడ్డి దృష్టికి నాయీబ్రాహ్మణుల సమస్యలను తీసుకెళ్లినట్లు ఏపీఎన్‌హెచ్‌పిఎస్ అధినేత్రి భవ్య తెలిపారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంను కలుసుకని రాష్ట్రవ్యాప్తంగా ఎదుర్కొంటున్న నాయీబ్రాహ్మణలు సమస్యలను విన్నవించారు. నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలంగా స్పందించినట్ల భవ్య వెల్లడించారు. ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు విన్నవించిన వారిలో భవ్య దొండ్లవాగుతో పాటు రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ తొండమల్ల పుల్లయ్య, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ కర్నూలు జిల్లా డైరెక్టరు నారాయణస్వామి, ప్రకాష్‌లు ఉన్నారు.

వైసీపీ జిల్లా కార్యదర్శిగా భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అధికార వైసీపీ జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని మాలేపాడు గ్రామానికి చెందిన మేకల వీరభాస్కర్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శనివారం వీరభాస్కర్‌రెడ్డి స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను దుశ్శాలువలు, పూలమాలలతో భాస్కర్‌రెడ్డి సత్కరించడంతో పాటు శ్రేణులకు మిఠాయిలు పంచిపెట్టారు. తన నియామకానికి కృషి చేసిన కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలకు భాస్కర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జరగబోవు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తనవంతు కృషి చేస్తానని భాస్కర్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియామక పత్రాన్ని వీరభాస్కర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, సర్పంచ్‌లు మార్తల సాంబశివారెడ్డి, శీలం సుబ్బారెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు, పోట్లదుర్తి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం కమిటి చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక పాతబస్టాండ్ వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రొద్దుటూరు పేద ప్రజల అన్నదాత, ఆత్మబంధు చల్లా రాజగోపాల్ అని పలువురు ఆశీర్వదిస్తున్నారు. దాదాపు 800మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అన్నదానం గొప్పదని, ఎంతో పుణ్యకారం అన్నారు. పేద ప్రజల కడుపు నింపినపుడే తనకు తృప్తి ఉంటుందని ఆయన అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయం చేయాలని ఆయన అన్నారు.

యువతను ఉర్రూతలు ఊగించిన పల్సర్ బైక్ స్టంట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రాజీవ్ పార్కు వద్ద హరుణ్ బజాజ్ వారు ఏర్పాటుచేసిన పల్సర్ మానియ 2.0 బైక్ స్టంట్ యువతను ఉర్రూతలు ఊగించి, ఉత్సాహాన్ని నింపిందని హరుణ్ గ్రూప్ ఆఫ్ అధినేత అహ్మద్ బాషా అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో యువతకు ఎంటర్టైన్మెంట్ చేసేందుకు బజాజ్ పల్సర్ మానియా 2.0 బైక్ స్టంటు షోను కడపకు తెచ్చామన్నారు. బజాజ్ పల్సర్ రైడ్ భారత దేశంలో 50 సేలు నిర్వహించారని అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో ఐదు జిల్లాలలో ఏర్పాటు ఐదు షోలు ఏర్పాటు చేశారు. అందులో చివరిది అనంతపురం జిల్లాకు ఇవ్వకుండా యువత కోసం మన కడప కు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ బైక్ స్టంట్ యువతను కంపెనీ వారు నిర్వహించడం చాలా సంతోష తగ్గ విషయం అన్నారు. ఈ స్టంటు చూసి ఎందుకు వచ్చిన కుటుంబ సభ్యులకు యువతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడికి వచ్చి షోను చూసిన యువతకు హెల్మెట్ లేకుండా బైక్ డ్రైవింగ్, అలాగే ఇటువంటి స్టంట్ లు చేయకూడదని ఎంతో ప్రావీణ్యం కలిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చేసుకున్నటువంటి ఘోస్ట్ రైడర్స్ తో ఈ విన్యాసాలు చేయించామని తెలిపారు. అందరూ మెచ్చే విధంగా అన్ని రకముల మోడల్స్ పల్సర్ బైకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించినందుకు బజాజ్ కంపెనీ వారు అహ్మద్ భాషను అభినందించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిల చెల్లింపులు ఎపుడు?

ఎస్టీయు రాష్ట్రనాయకులు బి.బాలరాజు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఉద్యోగ, ఉపాధ్యాయులు అత్యవసరాల నిమిత్తం పొదుపు చేసుకున్న సొమ్మును చెల్లించకుండా నెలలు,సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచడం అన్యాయమని ఎస్.టి.యు రాష్ట్ర ఆర్థికకమిటీ సభ్యుడు బి.బాలరాజు పేర్కొన్నారు. పిఎఫ్,ఎపిజిఎల్ఐ,సరెండర్ లీవ్,మెడికల్ రీయంబర్స్ మెంట్ తదితర బిల్లుల చెల్లింపులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ,పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ లో రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బాలరాజు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి ప్రతి నెలా మినహాయించి, వారి ఖాతాల యందు పొదుపు చేసుకున్న సొమ్మును తీసుకోవాలన్నా కూడా,నెలల తరబడి ఎదురు చూసి, ఇబ్బందులకు గురవడం ఈ ప్రభుత్వ హయాంలోనే చూస్తున్నామన్నారు. ప్రభుత్వం చేసే విద్యాసంస్కరణలు విద్యావ్యవస్థకు మేలు చేసేవిగా ఉండాలే తప్ప విద్యను దూరం చేసి, పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా ఉండకూడదన్నారు. ఇచ్చిన హామీ మేరకు సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను ప్రవేశపెట్టకుండా కమిటీలతో కాలయాపన చేసి,చివరకు ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి గ్యారెంటీలేని జిపియస్ ను అసెంబ్లీలో ఆమోదించడం మోసం చేయడమేనన్నారు.ఓపియస్ తప్ప జీపిఎస్ లాంటి ఏ ప్రత్యామ్నయాన్ని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కెజిబివి ఉద్యోగులను రెగ్యులర్ చేసి,ఎంటిఎస్ వర్తింపజేయాలన్నారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే జిల్లాలోని ఖజానా కార్యాలయాల ముట్టడికి పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, శివారెడ్డి, రాజగోపాల్, సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, క్రిష్ణారెడ్డి, సుబ్రమణ్యం, ప్రసాద్, వెంకట్రామయ్య, శ్రీనివాసులు, నారాయణ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్‌ఆర్ కడప జిల్లా

జగనన్న క్లాప్ మిత్రుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి
సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : గ్రామీణ ప్రాంతంలో రోడ్లు ఊడ్చి, చెత్త తరలించి, మురుగునీటి కాలువలు శుభ్రం చేసే స్వచ్ఛభారత్ మిషన్ లోని (హరిత రాయబారులకు), జగనన్న క్లాప్ మిత్రలకు12 నెలలు నుంచి 18 నెలలు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులను ఆదుకోవాలని అక్టోబర్ 16న రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కడప కలెక్టర్ కార్యాలయం వద్ద అందోళనకు కార్మికులు పాల్గొనాలని స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ (ఏఐటియుసి) గౌరవాధ్యక్షులు కే.సి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పి.సుబ్బారాయుడు సమక్షంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శిలకు, సర్పంచులకు 15 ఆర్థిక సంఘం నిధులు నుంచి క్లాప్ మిత్రలకు వేతనాలు చెల్లించాలన్న ప్రభుత్వ ఆదేశాలు క్రింది స్థాయిలో ఎక్కడ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో ప్రజా ఆరోగ్య రక్షణకై ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన వేతనాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 680 ప్రకారం కనీస వేతనం 10000/-రూ ఇచ్చి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

చంద్రబాబు ఆరోగ్య పర్యవేక్షణకు వైద్యులను అనుమతించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: మాజీ సీఎం చంద్రబాబు ఆరోగ్య పర్యవేక్షణకు ఆయన వ్యక్తిగత వైద్యులను అనుమతించాలని టీడీపీ ఎస్టీ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్ కోరారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 72ఏళ్ల వయసు కలిగిన చంద్రబాబుకు 42సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందన్నారు. అలాగే 14ఏళ్ల పాటు సుదీర్ఘంగా ముఖ్యమంత్రిగా సేవలు అందించారన్నారు. రాజకీయ జీవితమంతా రాష్ట్ర సంక్షేమం కోసం కృషి చేశారన్నారు స్కిల్‌డెవలప్‌మెంటు కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబును అక్రంగా అరెస్టు చేసి మానసిక క్షోభకు గురిచేశారని, ఈ పాపం జగన్‌కు తగలుతుందన్నారు. చంద్రబాబు డీహైడ్రేషన్, అలర్జీతో ఆయన అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ఐదు కిలోల బరువు తగ్గారని, పరిస్థితి ఇలాగే కొనసాగితే దీని ప్రభావం కిడ్నీపై చూపే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్య దృష్ట్యా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మల్టీ సూపర్ స్పెషల్ ఆసుపత్రికి రెఫర్ చేయాలని రవికుమార్ కోరారు.

ధర్మపోరాటానికి అండగా నిలవండి
'నేడు న్యాయానికి సంకెళ్లు' పేరిట నిరసన
ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని 'భూపేష్' పిలుపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా టీడీపీ కొనసాగిస్తున్న నిరసన కార్యక్రమాలకు ప్రజలు అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం న్యాయానికి సంకెళ్లు పేరిట వినూత్న నిరసన కార్యక్రమం జరుగుతుందని వివరించారు. చేతులకు తాళ్లు, రిబ్బన్లతో కట్టుకొని నిరసన తెలపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు కూడా భాగస్వాములై ధర్మపోరాటానికి భాసటగా నిలవడంతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణకు తమవంతు సహకారం అందించాలని ఆయన ఆకాంక్షించారు. న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు అంటూ ప్రతి ఒక్కరూ నినదించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం హత్యగావించబడుతున్న తరుణంలో ప్రజాస్వామికవాదులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు.

'బాబు'తో నేను : స్థానిక పార్టీ కార్యాలయంలో భూపేష్‌రెడ్డి శ్రేణులు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాబుతో నేను కార్యక్రమంపై సమీక్షించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాలను అందజేయడంతో పాటు చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించాలని దిశనిర్దేశం చేశారు. అలాగే పార్టీ మినీ మేనిఫెస్టోలోని అంశాలను కూడా ప్రతి ఒక్కరికీ వివరించడం ద్వారా జరుగనున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి శ్రమించాలని భూపేష్ పిలుపునిచ్చారు. సమావేశంలో భవిష్యత్ నిరసన కార్యక్రమాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బార్మీ అన్నదానం మహా పుణ్యకార్యం: డిప్యూటి సిఎం, మేయర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం సాయిబాబా థియేటర్ దగ్గర మయూర హెూటల్ ఎదురుగా ఎన్ అర్ ఐ గ్రూప్స్ ఆధ్వర్యం లో శనివారం బార్మీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటి సి ఎం ఎస్.బి. అంజాద్ భాష,కడప నగరం మేయర్ కే.సురేష్ బాబు లు హాజరై ప్రార్ధనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మిలాదున్ నబీ సందర్భంగా బార్మీ అన్నదానం చేయడం మహా పుణ్యకార్యం అన్నారు.మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాసోత్సవాన్ని పురస్కరించుకొని పేదలకు, అనాథలకు అన్నదానం చేయడం, ఇతరులకు సహాయ సహకారాలు అందించడం ఆదర్శం అన్నారు. అలాంటి వారికి అల్లా ఆశీస్సులు మెండుగా ఉంటాయనీ వారు తెలిపారు. అనంతరం గల్ఫ్ కన్వీనర్ బిహెచ్ ఇలియాస్, షేక్ ఆన్సర్ లు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు బార్మీ అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు లకు, కార్యక్రమమునకు సహకరించిన ప్రీతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో గయాస్, ఉస్మాన్ భాష, అల్లా ప్రకాష్, అబుదురాబ్, సలీం, లతీఫ్, కార్పొరేటర్లు షఫీ,జిలాన్, ఎన్నారై గ్రూప్ సభ్యులు,వైకాపా నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట నీటిపారుదల ప్రాజెక్టులపై జరిగే సదస్సును జయప్రదం చేయండి:సీపీఐ

విశాలాంధ్ర-మైదుకూరు : కృష్ణాజలాల పునర్ పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు, సీమ ప్రాజెక్టులపై చర్చ అనే అంశంపై అక్టోబర్ 18న రాష్ట్ర సదస్సు కడపలోని వైయస్సార్ ఆడిటోరియం నందు జరుగును. ఈ సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను స్థానిక ఆకుల కాంప్లెక్స్ నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మైదుకూరు నిర్మాణ బాధ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ బ్రిజర్ కుమార్ ట్రిబునల్ అవార్డు పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అభ్యంతరము తెలియజేసి సుప్రీంకోర్టు నందు వ్యాజ్యం వేసిన విషయం తెలిసినదే, కృష్ణానది జలాలు నాలుగు రాష్ట్రాల మధ్య విభజన చేయవలసి ఉండగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆగమేఘాలమీద ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలను పునః పంపిణీ చేసుకోవాలని సాక్షాత్తు ప్రధానమంత్రి చెప్పడం అనేది కేవలం రాజకీయ లబ్ధి కోసం మాత్రమే అనేది స్పష్టమవుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఈ విధమైన వైఖరి తీసుకొని ప్రకటనల మీద ప్రకటనలు చేస్తూ ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడం అవుతుంది. కావున వెంటనే జగన్మోహన్ రెడ్డి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉమ్మడి పోరాటం చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునేందుకు అఖిలపక్ష పార్టీలు 18వ తేదీన రాష్ట్రవ్యాప్త సదస్సును కడప లో నిర్వహిస్తున్నారు.కావున ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. తులసి రెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం గఫూర్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. ఓబులేసు తదితరులు హాజరవుతున్నారు. కావున ఈ సదస్సుకు నియోజకవర్గంలోని సిపిఐ శ్రేణులు, రైతు సంఘం నాయకులు, రైతులు ప్రజాసంఘాల నాయకులు నీటి పారుదల నిపుణులు, ప్రజలు విరివిగా పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి. శ్రీరాములు, ఏ.వి. శివరామ్, ఎస్. షావలి, బి. పీరయ్య, బి.వి. శ్రీనివాసులు, చిలుంగారి పెద్దపుల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలలో జ్ఞానజ్యోతిని వెలిగించాలి
జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి,మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మీ

విశాలాంధ్ర -కడప : ఫౌండేషన్ లిటరసీ మరియు న్యూమారసిలో బాగా మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ మరియు సూపర్వైజర్లు కు మరియు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీ, కడప నందు ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం కి జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మీ ముఖ్య అతిదులుగా విచ్చేసి శిక్షణలో పాల్గొన్న జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మూడు నుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సు గల పిల్లలు అందరూ తప్పకుండా చదవడం ,రాయడం, మరియు చతుర్విధ ప్రక్రియలను చేయగలిగేలా చేయడం ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. కావున శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని మీరు మండల స్థాయిలో జరిగే శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కి మరియు మిగిలిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం అమలు అయ్యే విధంగా చేయాలి అని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం , జ్ఞానం తో పాటు లోకజ్ఞానం పెంపొందించే దిశగా మరియు భయము కన్నా భక్తి భావాలు మిన్న గా ఉండే విధంగా విద్యాబోధన జరగాలని తద్వారా నైతిక విలువలు పెంపొందించి నిజ జీవితంలో ఉన్నత స్థానాలు చేరుకుంటారని ఆయన అన్నారు అదేవిధంగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు శిక్షణను పొంది నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేయాలని ఆయన అన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు అందరూ కూడా చిన్నపిల్లలు కాబట్టి వారికి ఆటపాటలు, కృత్యాలు, కథల ద్వారా బోధన చేసినట్లయితే వాళ్ళు చక్కగా అవగాహన చేసుకుని నేర్చుకోవడానికి వీలవుతుందని చెప్పడం జరిగింది. కృత్యాల ద్వారా ఎప్పుడైతే బోధన జరుగుతుందో పిల్లవాడు పాఠశాల రావడానికి ఆసక్తి పెరుగుతుంది తద్వారా డ్రాప్ ఔట్ స్థాయిని తగ్గించవచ్చు అని వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల ఆరోగ్యంగా మరియు మానసికంగా బాగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థి లో అభ్యసన స్థాయి బాగా జరుగుతుంది.కాబట్టి ఆరోగ్యంగా మరియు మానసికంగా ఉండడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులను అంగన్వాడి స్థాయి నుంచే విద్యాపరంగా మరియు ఆరోగ్యపరంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రానున్న కాలంలో అంగన్వాడి సిబ్బంది మరింత చురుగ్గా పాల్గొని విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు.ఈ శిక్షణా కార్య క్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా అల్లం సత్యనారాయణ, నోడల్ అధికారిగా వాణిశ్రీ, పర్యవేక్షకురాలిగా అకాడమీక్ మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి , రామాంజనేయ రెడ్డి, విజయ లక్ష్మి, కీ రిసోర్స్ పర్సన్ లుగా శ్రీ చంద్ర ఓబుల్ రెడ్డి, శోభారాణి, శ్రీహరి, నాగేశ్వరరావు, సౌభాగ్యమ్మ, మదాలస, మరియు వరలక్ష్మి వ్యవహరించారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన జర్నలిస్టుల రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటూ ప్రతిక్షణం వార్తా సేకరణ కోసం కష్టపడే జర్నలిస్టులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తాయన్నారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వమే జర్నలిస్టులకు క్రీడాపోటీలు నిర్వహించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొజ్జా మైసూరారెడ్డి, జెశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, టోర్నీ కన్వీనరు రమణారెడ్డి, టోర్నీ చైర్మన్ శ్రీనాథరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి జెశాఫ్ నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన ఇర్ఫాన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డిని ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష కలిశారు. కడప జిల్లా వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షుల ప్రమాణస్వీకారానికి కడప ఎంపీ అవినాష్ రెడ్డి హాజరుకావడంతో ఏయిర్‌పోర్టులో ఎంపీ అవినాష్‌రెడ్డిని ప్రొద్దుటూరు 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష కలిశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరులో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి ఎంపీ అవినాస్‌రెడ్డి ఇర్ఫాన్ బాషను అడిగి తెలుసుకున్నారు.

నేతలకు ధన్యవాదాలు తెలిపిన నజీర్‌ఆహ్మద్

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: శుక్రవారం రాష్ట్రంలో కీలక పదవులు ప్రకటించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, రాహుల్ గాంధికి మరియు వేణుగోపాల్‌కు, రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన జంగా గౌతమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వల్లిలకు మరియు కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మెన్ ఎస్.తులసీరెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పీఎండీ నజీర్‌ఆహ్మద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా జిల్లా వాసులు మాజీ డీసీసీ అధ్యక్షులు నజీర్‌ఆహ్మద్, మరియు బండి జక్కరయ్యకు, సత్తార్‌కు రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించినందుకు వారందరికి తన తరపున శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా కడప జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గుండ్లకుంట శ్రీరాములుకు ధన్యవాదాలు తెలిపారు. తులసీరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికలలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైమన్, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట చెరువుకు పెన్నా నీరు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దాదాపుగా మూడేళ్లు కావస్తున్నా ఒంటిమిట్ట చెరువులోకి పెన్నానది బ్యాక్ వాటర్ తరలించకపోవడంతో చెరువు ఒట్టిపోయింది. మొన్న జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో అధికారులు స్పందించి శనివారం ట్రయల్‌రన్ చేశారు. నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉదయం 10.30 గంటలకు ఒంటిమిట్ట చెరువుకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నీటిని విడుదల చేస్తారని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు, చెరువు ఆయకట్టు రైతులు పాల్గొనాలని వారు తెలిపారు.

డా.గునిశెట్టికి ప్రధాని ప్రశంసలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ డా.గునిశెట్టి శ్రీనివాసులుకు భారత ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయం నుండి ప్రశంసలు లభించాయి. విద్యార్థులకు పరీక్షలపై అవగాహన, భయం లేకుండా రాయడం లాంటి విషయాలపై పరీక్షా పే చర్చా -2023 కార్యక్రమంలో ప్రధానమంత్రి విద్యార్థులతో ముఖాముఖి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అనుభవజ్ఞులు, నిపుణులు అయిన ఉపాధ్యాయుల నుండి సూచనలు, సలహాలను స్వీకరించారు. ఈమేరకు శ్రీనివాసులు ప్రధాని కార్యాలయం నుండి వ్యక్తిగతంగా రిజిష్టర్డు పోస్ట్ ద్వారా ప్రశంస పత్రం అందుకొన్నారు.ఈయన పెండ్లిమర్రి మండలం ఎగువపల్లి జడ్పీ హైస్కూలు నందు ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గతంలో ఈయనకు 2021-22 బడ్జెట్ పై సూచనలు ఇచ్చినందుకు కేంద్ర ఆర్థిక శాఖామంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ నుండి కూడా ప్రశంసలు అందుకొన్నారు. దీనిపై పలువురు ఉపాధ్యాయులు, విద్యా శాఖాధికారులు, పుర ప్రముఖులు ఆయనను అభినందించారు.

వైసీపీకి చరమగీతం పాడండి
అట్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలంలోని ఎస్సీ కాలనీ నందు బాబుతో నేను అంటూ శనివారం మండల పార్టీ టీడీపీ అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సీఎం చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక అక్రమ కేసులు పెట్టి జైలుకు పెట్టడం దుర్మార్గమని వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడాలని కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాల మేనిఫెస్టోను వివరిస్తూ మహిళా శక్తి, ఆడబిడ్డ నిధి, దీపం కనెక్షన్లు, మహిళలకు ఉచిత ప్రయాణం, 25లక్షల మంది యువతకు ఉపాధి, రైతుకు ఏటా ఆర్థికసాయం, ఇంటింటికీ మంచినీటి పథకం తదితర పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు జయకృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు మహేశ్వరరెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షులు రుషికేశవ, యువ నాయకుడు బోవిళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు రాధాకృష్ణారెడ్డి, నరసారెడ్డి, గంగిరెడ్డి, మస్తాన్, సంజీవ్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఓటు వేయండి రాష్ట్రాన్ని కాపాడండి
బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ

విశాలాంధ్ర-బద్వేల్ : టీడీపీకి ఓట్లు వేసి రాష్ట్రాన్ని కాపాడాలని బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ వారి సతీమణి 33వ వార్డు కౌన్సిలర్ సునీత యాదవ్‌లు పేర్కొన్నారు. శనివారం 33వ వార్డులో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్‌కుమార్‌రెడ్డిల ఆదేశాల మేరకు ఇంటింటికీ కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి మూడు రాజధానుల పేరుతో ప్రాంతాలను వేరుచేస్తూ అభివృద్ధికి నోచుకోక రాష్ట్రం వెనుకబడిందన్నారు. చంద్రబాబు ముందుచూపుతో విడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి ఎలా చేయాలనే ఆలోచనతో అమరావతిని రాజధాని ఏర్పాటుచేసి అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఎన్నికలు జరిగి సీఎంగా జగన్ అయ్యారన్నారు. అప్పటి నుంచి రాష్ట్రం కక్షపూరిత రాజకీయాలతో రగిలిపోతోందన్నారు. దీనికి చరమగీతం పాడాలంటే తిరిగి సీఎంగా చంద్రబాబు కావాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.ఈకార్యక్రమంలో మిత్తికాయల ప్రసాద్, 33వ వార్డు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గాజాలో మారణహెూమం సృష్టిస్తున్న ఇజ్రాయెల్‌ను శిక్షించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆశ్రయం ఇచ్చిన పాలిస్తీన్ గాజా లో మారణ హెూమం సృష్టిస్తూ వేల మంది చిన్నపిల్లలను చంపుతున్న ఇజ్రాయెల్ ను దైవమే శిక్షించాలని సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిడిలిస్టులైన అరబ్బులు ఐక్యతతో దాడి చేసి ఇజ్రాయెల్ ను మట్టుపెట్టాలన్నారు. మన దేశ ప్రధాని మోదీ జోక్యం చేసుకొని శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. కడపలో ఇజ్రాయెల్ దుర్మార్గపు కాండను వ్యతిరేకిస్తూ శాంతిర్యాలి చేసేందుకు ముస్లిం మతగురువులు, రాజకీయాలకు అతీతంగా ముస్లిం పెద్దలు ముందుకు రావాలని కోరారు. అలా ఎవరైనా ముందుకు వచ్చి సారధ్యం వహిస్తే తాను తన వంతు సహకారం అందిస్తానని పిలుపునిచ్చారు.

శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ వెంకటశివ సుజాత దంపతుల యొక్క పిల్లల జన్మదిన సందర్భంగా ఏపీ యాజ్ఞిక రాణి మరియు ఏపీ బాలాజీ జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యుల సహాయ సహకారముతో శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు మరియు యాచకులకు నిరాశ్రయులకు దాదాపు 100 మందికి మధ్యాహ్నం భోజనం పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ వెంకట శివ మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు కంటిచూపు ఉచిత వైద్యంతో పలు పల్లె ప్రాంతాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఇలాగే సంస్థ నుండి రాబోయే రోజుల్లో అనేక కార్యక్రమాల ద్వారా ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు ఏపీ శివ మరియు యూనస్, సునీల్,మనీ,కిరణ్, రవి బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వారాంతపు కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన సూర్య డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారుల జానపద, క్లాసికల్ నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. సాయంత్రం 5.30గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నజీర్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-వేంపల్లె: డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్ సేవలు ప్రశంసనీయమని పులివెందులకు చెందిన కె తిరుపాల్‌రెడ్డి, రమేష్‌లు కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనరుగా వ్యవహరిస్తున్న నజీర్‌ను అధిష్టానం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించింది.ఈ క్రమంలో వారు కడపకు వెళ్లి నజీర్‌ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, నజీర్‌లతో కలిసి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల విజయం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని వారు వెల్లడించారు.

91వ రోజులకు చేరిన భాగవత పఠనం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వెలిదండ్ల గ్రామ సమీపంలోని దేవరకోనలో చేపట్టిన భాగవత పఠనం కార్యక్రమం శనివారం నాటికి 91వ రోజుకు చేరింది. చాతుర్మాస దీక్షల నేపథ్యంలో ఇక్కడ అనంతపురం దత్త మునీంద్రస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. నాలుగు నెలల పాటు కార్యక్రమం నిర్వహించడం చాతుర్మాస దీక్షల ఉద్దేశం. వచ్చేనెల 27వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున దీక్షలు ముగుస్తాయని మునీంద్రస్వామి ఈ సందర్భంగా వెల్లడించారు.

పార్టీ పదవులపై హర్షం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లాకు చెందిన పలువురికి కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి పదవులు దక్కడం పట్ల ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం శర్మ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా జి.శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బద్వేల్‌కు చెందిన ప్రభాకర్, కడపకు చెందిన నజీర్ అహ్మద్, బండిజకరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సత్తార్‌ను నియమించడం సంతోషం కలిగించిందన్నారు. పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ ఎస్.తులసీరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గొర్రె ఓబయ్య, జయరామిరెడ్డితో పాటు ఖాదర్‌బాష, జానకిరామకృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్నదాన కార్యక్రమం మేకల చిన్న వెంకటేష్ ఆరో వర్ధంతి సందర్భంగా తన కుమారుడు అయినటువంటి మేకల దేవా కోడలు లక్ష్మి మరియు కుటుంబ సభ్యులు కలిసి కడప నగరంలోని ప్రేమాలయ వృద్ధాశ్రమ నందు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు హజరయ్యారు. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి అమూరి బాల దాసు, విచ్చేసి వారి చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప నగర యువజన అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, 5 వ డివిజన్ ఇంచార్జ్ బండి శేఖర్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు రెహమాన్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోయిలకుంట శ్రీనివాసులు,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెండ్ల దస్తగిరి, మహిళా నాయకురాలు నగర మాజీ మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి, అరుణ, గోర్ల శీను వాసులు, తదితరులు పాల్గొన్నారు.

మఠంకు కర్ణాటక సర్వీసు బస్సు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వాముల వారి మఠంకు వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేకంగా సర్వీసు బస్సును బెంగుళూరు నుండి మదనపల్లె, గోరంట్ల, పులివెందుల, కదిరి, ప్రొద్దుటూరు, బ్రహ్మంగారి మఠంకు కర్ణాటక సర్వీసు బస్సును రాత్రి 8:30కు బెంగళూరు నుండి బయలుదేరుతుంది. మరొక సర్వీసు బస్సు బ్రహ్మంగారి మఠం నుండి బయలుదేరి బెంగుళూరుకు చేరుకుంటుంది. అదేవిధంగా హైదరాబాదుకు బ్రహ్మంగారి మఠం నుండి రాత్రి 8:30కు మైదుకూరు, ప్రొద్దుటూరు, కానగూడూరు మీదుగా హైదరాబాదుకు చేరుకుంటుంది. అక్కడి నుండి ఉదయం మరో సర్వీసు ఇక్కడికి ఉదయాన్నే వస్తుందని తెలిపారు. బ్రహ్మంగారి మఠం ప్రజలు, యాత్రికులు అభినందనలు వ్యక్తం చేశారు.

నేటి నుండి ధ్యాన దసరా ఉత్సవాలు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు మూడు రోజులపాటు సామూహిక సంగీత ధ్యానము, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ప్రొద్దుటూరు పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ ధ్యాన దసరా ఉత్సవ కమిటీ సభ్యులు డి సతీష్ కుమార్, ఎం సి సి ఓబయ్య, రెడ్డి వెంకటసుబ్బయ్య, ఎం సత్యనారాయణ, ఆర్ అనిల్ కుమార్,సుదీప్తి తదితరులు పేర్కొన్నారు. శనివారం కడప నగరం వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో స్వర్ణమాల పత్రీజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమలో మెగా పిరమిడ్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పిరమిడ్ ధ్యాన మహాక్షేత్రం 108 ఐ 108 అడుగుల పిరమిడ్ లో జరుగుతున్న మూడు రోజుల జ్ఞాన దసరా ఉత్సవాలకు కులమతాలకు అతీతంగా అందరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండున్నర వరకు సాంస్కృతి కార్యక్రమాలు రెండున్నర నుండి మూడున్నర వరకు సంగీత నాద ధ్యానము మూడున్నర నుండి 6 గంటల వరకు ముఖ్య అతిథుల సందేశం ఉంటుందని తెలిపారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ప్రభుత్వం ప్రజలపైన విద్యుత్ భారాలు తగ్గించాలి:సిపిఐ, సిపిఎం

విశాలాంధ్ర-మదనపల్లి: పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, రైతు బోరుమోటర్లకు మీటర్లు బిగించడాన్ని వేతిరేకిస్తు నేడు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక శ్రీకృష్ణ సర్కిల్ నందు కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు రోజురోజుకు పెంచుతూ ప్రజలపైన పెనుబారాలను మోపుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ కొరకు కమ్యూనిస్టులు,కాంగ్రెస్ పెద్ద ఎత్తున పోరాటం చేశారని,ఈ పోరాట ఫలితంగానే వై యస్ రాజశేర రెడ్డి అధికారంలోకి వచ్చారన్నారని, రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఉచిత కరెంటు ఇవ్వాలని మొదటి సంతకం చేశారని, కానీ ఇప్పుడు జగన్ మోహన్ బిజెపి ప్రభుత్వంతో లాలుచిపడి ఉచిత విద్యుత్ ను రైతులకు దూరం చేస్తూ,రైతులను నట్టేట ముంచేస్తున్నారాన్నారు. ఇప్పటికైనా ఈ విధానాలను మార్చుకోకపోతే తగు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం నాయకులు వర్రీ సురేష్ కుమార్,మౌలాలి బాషా, లక్ష్మి దేవి,మని, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ ఆధ్వర్యంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం : నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆ పార్టీ శ్రేణులు మరో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. న్యాయానికి సంకెళ్లు పేరుతో ఆదివారం రాత్రి7గంటల నుండి 7.05 నిముషాల పాటు చేతులను తాళ్లతో, రిబ్బన్లతో, లేదా గుడ్డతో కట్టుకొని ఇళ్ళ వాకిళ్ళు, బాల్కనీలు, వీధుల్లోకి వచ్చి చంద్రబాబుకు మద్దతుగా తమ, తమ నిరసన, సంఘీభావంను తెలపాలని పీలేరు నియోజకవర్గం టీడీపీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబుకు సంఘీభావం తెలపాలని టీడీపీ నేత పీలేరు నియోజకవర్గం ఇంచార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

దళితుల భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ

విశాలాంధ్ర - రామాపురం : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కల్పనానిచేరువు గ్రామ పరిధిలోని హరిజనవాడ దళితుల భూములను అదే గ్రామానికి చెందిన సర్పంచ్ మాజీ సర్పంచ్ కబ్జా చేస్తున్నారని కబ్జా కు గురైన భూములను సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు శనివారం దళితులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్పనాని చెరువు పరిధిలోని కొండ ప్రాంతంలో సర్వేనెంబర్ 328లో దాదాపు 30 సంవత్సరాల నుండి దళితులు భూమి సాగు చేసుకుంటున్నారు అదే గ్రామానికి చెందిన రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు గ్రామస్థాయి నాయకులు జెసిపి ద్వారా దళితుల భూములు చదును చేయడంతో దానిపై కన్నేసిన ఈ నాయకులు వారి పలుకుబడితో రెవెన్యూ యంత్రాంగం ద్వారా తమ పేర్లతో అసైన్మెంట్ ఇవ్వాలని ఒత్తిడి తెస్తూ దళితులను భయాందోళన గురి చేస్తున్నారు ఇప్పటికే దాదాపు కొండ ప్రాంతం అంతా వారి బంధువుల పేర్లతో వందల ఎకరాలు కబ్జా చేసి సొంత నిధులతో రోడ్లు వేసుకొని దర్జాగా అనుభవిస్తున్నారు ఈ కబ్జాలకు పాల్పడిన వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన దళితులందరికీ అసైన్డ్ భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూషణ రామకృష్ణ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు చార్జీల భారాన్ని తక్షణం రద్దు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : ప్రజలపై విద్యుత్తు చార్జీల భారాన్ని తక్షణం రద్దు చేయాలని ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ డిమాండ్ చేసింది. వామపక్షాలు ఆదేశాలు మేరకు శనివారం శెట్టిగుంట గ్రామపంచాయతీలోని వివిధ గ్రామాలలో కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాగమ్మ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న వివిధ రకాల విద్యుత్తు బిల్లులు ప్రస్తుతం ప్రజలపై భారం వేయడం దారుణమని విమర్శించారు.వివిధ రకాల చార్జీల పేరుతో ప్రజానీకంపై 25 కోట్ల రూపాయల భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేసి స్మార్ట్ మీటర్లను సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు ఉత్పత్తి పంపిణీ సంస్థలకు అవసరమైన సహకారం అందించి పటిష్టం చేయాల్సిన ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా నిర్వీర్యం చేస్తూ నష్టాల పేరుతో తన అనుచర కంపెనీలకు దోచి పెట్టేందుకు విధానాల రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు.ఎపి మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి మరస కృష్ణవేణి, స్థానిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

- ఏఐఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి దసరా సెలవుల్లో కూడా పాఠశాలలు నిర్వహించే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఎ) జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.శనివారం అయినా అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14 నుండి 24 వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటించడం జరిగిందన్నారు.అయితే అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రాయచోటి,రాజంపేట, కోడూరు,పీలేరు,మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాలలో కొన్ని ప్రైవేటు,కార్పొరేట్ యాజమాన్య పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పదో తరగతికి స్పెషల్ క్లాసులంటూ,కొన్ని తరగతులకు సిలబస్ జరగలేదంటూ,పాఠశాలలు నిర్వహించి పిల్లలను మానసిక ఒత్తిడిలోకి నెట్టుతున్నారని ఆరోపించారు.జిల్లా వ్యాప్తంగా అనేక విద్యాసంస్థలు రకరకాల పద్ధతుల్లో తరగతులు నిర్వహణ చేయాలనే ఆలోచనలలో ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగేందుకు దసరా సెలవులను ప్రకటిస్తే పిల్లలకు అవకాశం కూడా లేకుండా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పిల్లల స్వేచ్ఛను హరిస్తూ సెలవుల్లో కూడా తరగతుల నిర్వహించడం దారుణం అన్నారు.ప్రభుత్వ నిబంధనాలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే అలాంటి పాఠశాలల ఎదుట ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.జిల్లా స్థాయి ఉన్నత విద్యాశాఖా ధికారులు తగు చర్యలు తీసుకుని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాలలను నిర్వహించే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ నాయకులు సాయికుమార్,వంశీ,నరేంద్ర,దామోదర్,గురువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో 'మైనారిటీ' దినోత్సవం

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

విశాలాంధ్ర-పీలేరు: -జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంగళగిరిలో జరిగిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ పాలకవర్గ సమావేశంలో నిర్ణయించినట్లు ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఏటా భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఈ ఏడాది నవంబర్ 11న రాష్ట్రంలోని ఒకచోట రాష్ట్రస్థాయిలోనూ, 26 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి వివిధ రంగాలలో నిష్ణాతులైన మేధావులు , రచయితలు, కవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయిలో రూ.17లక్షలతో 166 మందికి అవార్డులను అందజేసేందుకు కార్యాచరణను రూపొందించామన్నారు. వీటిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అవార్డు కింద ఒకరికి రూ.1.25లక్షల నగదు పారితోషకం , డాక్టర్ అబ్దుల్ హక్ అవార్డు కింద ఒకరికి రూ.లక్ష పారితోషకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే రూ.25 వేలు చొప్పున ఎనిమిది మందికి జీవిత సాఫల్య పురస్కారాలను, , 78 మంది ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున , మరో 78 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ .5వేలు చొప్పున రాష్ట్రస్థాయి పురస్కారాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోనూ నిష్ణాతులైన మైనారిటీలను సత్కరించడం జరుగుతుందన్నారు. అవార్డు గ్రహీతలను ప్రత్యేక కమిటీల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు , మైనారిటీ వర్గానికి చెందిన మేధావులు , ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీల పక్షపాతిగా పనిచేస్తున్నారని, పరిపాలనలో మైనారిటీలకు ప్రత్యేక గౌరవం , సముచిత స్థానాన్ని కల్పించారన్నారు. అలాగే రాయలసీమ జిల్లాల్లోనూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మైనారిటీలను తమ కుటుంబ సభ్యులుగా పరిగణిస్తూ రాజకీయంగా, సామాజికంగా వారి అభివృద్ధి కోసం చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని ఉర్దూ అకాడమీ ఉద్యోగుల వేతనాలను పెంచేందుకు కూడా పాలకవర్గ సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎండి ఇంతియాజ్ సమావేశానికి అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీ శివయ్య, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీనివాసులు , ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సెక్రటరీ మస్తాన్ వలి , రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్లు షుకూర్ సాహెబ్ , నూరుల్లా ఖాదరి సాహెబ్, బాజీ వలి, దిల్షాద్ నజరానా తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కన్వీనర్లది కీలకపాత్ర:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం తీసుకురావడంలో సచివాలయ కన్వీనర్లు ది కీలకపాత్ర అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం చిట్వేల్ మండలంలో జరిగిన సచివాలయ కన్వీనర్ల సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలలో ఏ ప్రభుత్వము చేయనటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. చిట్వేలి కోడూరు రోడ్డు విస్తరణ కోసం 40 కోట్ల రూపాయలు మంజూరు అయ్యిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగిస్తామన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకొని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి పథకాలు అందేలా అధికారులను ఆదేశించారు. రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, చిట్వేల్ సర్పంచి మహేష్ రెడ్డి, ఆర్ అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ లింగం లక్ష్మీకర్, జెసిఎస్ మండల ఇన్చార్జి చంగల్ రాయుడు, సావిత్రమ్మ, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పథకాల సారధి వై ఎస్ జగన్

గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు: ఉచిత పథకాల సారధి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గడపగడప కార్యక్రమంలో చింతల రామచంద్రారెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక మండలంలోని కలకడ రోడ్డు, క్రాస్ రోడ్డు, పోలీసు లైన్, బస్టాండు , టి బి రోడ్, గడపగడప కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి పథకాలు అర్హులకు అందుతున్నటువంటి విధివిధానాలపై ప్రతి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరిగింది. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో ఉచిత పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికి మతము, కు, పార్టీ, చూడకుండా గతంలో ఎన్నడు లేనివిధంగా పారదర్శకంగా అవినీతి చోటు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో వేయడం ఇదే మొదటిసారి అని, గతంలో పాలించిన ప్రభుత్వాలు ఎక్కడ ఎప్పుడు ఈ విధంగా చేయలేదని దీనిని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. నవరత్నాలలో భాగంగా ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ఏదో ఒక లబ్ధి చేకూరి పేద ప్రజల్లో ఆర్థిక అభివృద్ధి చెందడం మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందడ మే ముఖ్య ధ్యేయంగా పనిచేసినటువంటి ప్రభుత్వం మన వైసీపీ ప్రభుత్వం అని ప్రజలు దీనిని గుర్తించి 2024లో జరిగే ఎన్నికలలో తిరిగి జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్ మాజీ మార్కె ఫెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, స్టేట్ ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, ఎంపీడీవో గంగయ్య యాదవ్, తాసిల్దార్ భాగ్యలత, సర్పంచ్ వెంకటరెడ్డి, జేఏసీ వ్యవస్థాపకుడు హనీఫ్, వార్డ్ నెంబరు ఖాదర్బాషా, విశ్వనాథ, వైసీపీ నాయకుడు మలతోటి నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ భాను ప్రకాష్, వైసీపీ యూత్ లీడర్ శామీర్, ఇందిరమ్మ కాలనీ పోస్టల్ మూర్తి ,వాలంటీర్లు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

18న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి:సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈనెల 18న కడపలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ రాయచోటిలోని స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ నాయకులు పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811 టిఎంసిల కృష్ణానది జలాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. అయితే రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 512 టీఎంసీలు, తెలంగాణ రాష్ట్రానికి 299 టీఎంసీలను కేటాయించడం జరిగిందని తెలిపారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో ఎన్నికలు ఉన్నందున కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నది నీటి వివాదం సృష్టించి, తెలంగాణలో ఎన్నికల లబ్ది పొందేందుకు మోడీ ప్రభుత్వం పావులు కదుపుతున్నదని తెలిపారు. అందుకోసమే కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాల పునః పంపిణీ పై గెజిట్ విడుదల చేసిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చేస్తున్న ద్రోహం గా అభివర్ణించారు. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు తెలియపరచడానికి ఈనెల 18న కడపలో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సును జయప్రదం చేయాల్సిందిగా అన్నమయ్య జిల్లా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధీర్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి పుల్లయ్య, ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రామ దేవత నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె దసరా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నుండి శ్రీ మారెమ్మ తల్లి, శ్రీ కాళికా దేవిల ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మండలం లోని మాచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీ మిట్టబిడికి సమీపంలో వెలిసిన గ్రామ దేవత ఆలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ నెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రత్యేక పూజలు అభిషేకం తోపాటు హెూమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు.

హిందూ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు పాటించాలి

విశాలాంధ్ర-రామాపురం : హిందూ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్నపు విశ్వనాథరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎం.రమేష్ రెడ్డి.సర్పంచుల సంఘం అధ్యక్షులు అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి లు అన్నారు. మండల కేంద్రమైన రామాపురం లోని హరిహర ఆలయం వద్ద శనివారం విశ్వహిందూ పరిషత్ రథ యాత్రను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మాలను ప్రతి ఒక్కరూ ఆశ్రయించాలని అన్ని ప్రాంతాల్లోని దేవాలయాలను హరినామ కీర్తనలు అర్పించాలని భక్తులకు వారు సూచించారు. ప్రజల్లో భక్తి భావం పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మాసన వెంకటరమణ. సహకార సంఘం అధ్యక్షులు పెద్దిరెడ్డి. ఆదినారాయణ రెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి. భాస్కర్ రెడ్డి. దామోదర్ నాయుడు. వీరారెడ్డి. ఆంజనేయ రెడ్డి. వి.హెచ్.బి. నేతలు భజన బృందాలు పాల్గొన్నారు.

శ్రీ మారెమ్మతల్లి ఆలయానికి విరాళం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లి పంచాయితీలో వాయులుద్దు బిడికిలో వెలసి వున్న మారెమ్మతల్లి గుడికి ఎమ్మెల్యే మల్లికార్జున్ రెడ్డి అరవై వేల రూపాయలు విరాళాన్ని ధర్మకర్తలకు మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం అందజేశారు.

కలెక్టర్ బంగ్లా నిర్మాణానికి రేపు భూమి పూజ

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ సహకారం, స్థానిక జిల్లా అధికారుల తోడ్పాటుతో స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళుతున్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటులో అందరి సహకారంతో ముందడుగు వేసిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కార్యాలయాలకు అవసరమైన స్థలాల కేటాయింపులో అధికారులతో కలిసి తీసుకుంటున్న చొరవ అందరి మన్ననలను అందుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నిటిని గుర్తించి వాటిలో కలెక్టరేట్, ఎస్పీ ఇతర జిల్లా కార్యాలయాలకు అవసరమైన స్థలాల కేటాయింపుల్లో కూడా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చొరవ ప్రశంసనీయం.

మానవ అక్రమ రవాణా ప్రమాదకరం

విశాలాంధ్ర-రాయచోటి: మానవ అక్రమ రవాణా మానవాళికి మనుగడకు వ్యతిరేకమని ఇది చాలా ప్రమాదకరమని ఎస్డీహెచ్ఆర్ డిగ్రీ కళాశాల చైర్మన్ హరినాథ రెడ్డి, విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి తెలిపారు. శనివారం మూమెంట్ ఇండియా, గ్రామ జ్యోతి సొసైటీ వారి సహకారంతో విఆర్డీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్డీహెచ్ఆర్ డిగ్రీ కళాశాలలో వాక్ ఫర్ ఫ్రీడమ్ మానవ అక్రమ రవాణా అను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా జరిగే మానవ హక్కుల ఉల్లంఘన అన్నారు. దోపిడీ,బలవంతపు శ్రమ, బానిసత్వం, మంచి జీతంతో కూడిన ఉద్యోగాలు,భిక్షాటన వంటి అనేక రూపాల్లో బాధితులు అక్రమ రవాణా చెయబడుతున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలు, ఆయుధాలు వ్యాపారం తర్వాత మానవ రవాణా అనేది అతి పెద్ద వ్యవస్థీకృత నేరం అన్నారు.అనంతరం కళాశాల విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టి ర్యాలీగా వాక్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెడప్ప రెడ్డి, లెక్చరర్లు నాయుడు, మహమ్మద్, వెంకట రమణ, గుణశేఖర్ రెడ్డి, రెడ్డయ్య, రామంజులు, శివ సాయి క్రిష్ణ, జనార్ధన్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న ఆలయాలు

నేటి నుంచి శరన్నవ రాత్ర మహెూత్సవాలు

విశాలాంధ్ర -రాజంపేట: దసరా ఉత్సవాలకు రాజంపేటలోని శ్రీ మత్కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం, శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం, సాదు కామాక్షమ్మ దేవి ఆలయాలు ముమ్మరంగా ముస్తాబు అవుతున్నాయి. కడప జిల్లా ప్రొద్దుటూరు తరువాత రాజంపేటలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ప్రతి ఏడాది రాజంపేటలో ఆర్యవైశ్యులు అమ్మవారి శాలలో శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కనుల విందుగా చేసేలా నిర్వహిస్తారు. ఈనెల 15 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న దసరా ఉత్సవాలకు సంబంధించి అలంకరణ ఆల కమిటీ అధ్యక్షులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు అంకురార్పణ గావించారు. ఈఎడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా పలు ప్రదేశాలకు చెందిన అలంకరణ కళాకారులు డెకొరేషన్ కు సంబంధించిన పనులను ముమ్మరంగా చేస్తున్నారు. ఆలయ ముఖద్వారం వద్ద చూడముచ్చటగా విద్యుత్ దీపాలతో భారీ ఆర్చిని ఏర్పాటు చేశారు. గాంధీ సర్కిల్ నుంచి అమ్మవారి శాలకు వెళ్లే ప్రాంగణంలో విద్యుత్ దీపాలతో భారీ ఆర్చిది ఏర్పాటు చేశారు. అలాగే అమ్మవారి శాల ముఖద్వారం వద్ద,జవులి బజారు వైపు, గాంధీ సర్కిల్ తో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రతిమలతో పాటు, వివిధ దేవతామూర్తులను విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేస్తుంటారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఖర్చుకు వెనకాడకుండా భక్తులను ఆకర్షించే విధంగా అలంకరణలు ఏర్పాటు చేస్తుండడం జరుగుతుంది. శరన్నవ రాత్ర ఉత్సవాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవుని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు డెకొరేషన్ ఆకట్టుకునేలా చేయడం జరుగుతుంది. దసరా ఉత్సవాలు అమ్మవారి శాల, శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం, శ్రీ సాధు కామక్షమ్మ ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలో కొలువుతీరే వేదిక వద్ద కూడా అలంకరణలు విశేషంగా ఆకట్టుకునేలా చేపడుతున్నారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. దసరా ఉత్సవాలు ఈనెల 15 ఆదివారం నుండి 25వ తేదీ వరకు జరగనున్నాయి.

నేటి నుండి దేవీ శరన్నవరాత్రులు

విశాలాంధ్ర-గుర్రంకొండ: చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రెడ్డెమ్మ దేవత దేవస్థానము నందు నేటి నుండి తొమ్మిది రోజులు అనగా ఆదివారం నుండి సోమవారం వరకు దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించబడును. ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకరణలో దర్శనమిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు శ్రీ అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తారు.ఆదివారం ఉదయం 7.00 గంటలకే కుంకుమార్చన జరుగుతుంది. భక్తులు అమ్మవారిని దర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈఓ మంజుల తెలియజేశారు.

అండర్ 15 బాలికల సౌత్ జోన్ జట్టులో రుక్సార్ తబసుం

విశాలాంధ్ర-పీలేరు: -సబ్ సెంటర్ నుంచి క్రికెట్ అసోసియే షన్ అండర్ 15 సౌత్ జోన్ బాలికల జట్టు లో ఎం రుక్సార్ మీడియం ఫెసర్ లెఫ్ట్ హ్యాండ్ బౌలర్గా ఎంపిక అయిందని కోచ్ జి సునీల్ కుమార్ తెలిపారు.వెంకటగిరిలో జరిగిన సౌత్ జోన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మీట్ లో ఐదు జిల్లాల పోటీలో నుంచి మంచి ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ జట్టుకు ఎంపిక అయినట్లు తెలిపారు .ఈనెల 16 నుంచి 22 వరకు మంగళగిరి స్టేడియంలో జరుగు ఇంటర్ జోన్ పోటీలలో పాల్గొంటుందని చెప్పారు. ఎంపిక పట్ల జిల్లా అసోసియేషన్ సభ్యులు ,సీనియర్ క్రికెట్ క్రీడాకారులు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్ మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-పీలేరు: -మాజీ సర్పంచ్ శివా రెడ్డి మృతి పార్టీకి తీరని లోటుని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కలికిరి మండలం, గుట్టపాలెం పంచాయతీ, కంభంవారిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ కంభం శివారెడ్డి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితో పాటు కలికిరి సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ రెడ్డి,గుట్టపాలెం మాజీ సర్పంచ్ కె .వి.రెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

విశాలాంధ్ర- రామసముద్రం: గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చిందని ఎలకపల్లి సర్పంచ్ జింకల చరణ్ వైస్ ఎంపీపీ గంగాధర్ నాయుడు తెలిపారు శనివారం కమ్మవారి పల్లి జక్కన్న వారి పల్లి రోడ్డు పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎలకపల్లి నుండి కురుప్పల్లె వరకు కోటి 27 లక్షలు కమ్మవారిపల్లె జోగింద్లు 87 లక్షలు మంజూరయ్య అని తెలిపారు వైకాపా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కొనియాడారు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరసింహులు చిన్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

రేపు రామాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర- రామాపురం : మండల కేంద్రమైన రామాపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు శ్రీ సాయి నర్సింగ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్లాలు కలిగిన వారికి (ఐఓఎల్) మధురై కంటి ఆపరేషన్ ఉచితంగా చేయబడుతుందని అన్నారు. క్యాంపుకు వచ్చే పతి పేషెంట్ ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు ఒరిజినల్ తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రెండు పదవులకు న్యాయం చేయలేను

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గా పనిచేస్తున్నాను, మళ్ళీ అదనంగా రాష్ట్ర కిసాన్ మోర్చా హార్టికల్చర్ సెల్ కన్వీనర్ పదవికి ఎంపిక చేశారు. సంతోషమే కానీ రెండు పదవులకు న్యాయం చేయలేను నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఒక పదవి చాలు అని బిజెపి సీనియర్ నాయకులు అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు పేర్కొన్నారు. శనివారం కోడూరులోని బిజెపి కార్యాలయంలో జరిగిన సభ్యుల సమావేశంలో పాల్గొని తన నిర్ణయాన్ని అందరిలో ప్రకటించారు. ఈ సందర్భంగా చంగల్ రాజు మాట్లాడుతూ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార స్వామికి పత్రికా మూలకంగా తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా పదవి మరొకరికి కట్టబెడితే న్యాయం చేసిన వాళ్లం అవుతామన్నారు. రెండు పదవులకు పని చేయాలంటే కష్టతరంగా ఉంటుందన్నారు. ఒకే పదవితో పార్టీని బలోపేతం చేయడానికి సులభతరంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వాక్చర్ల సుబ్బారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాసరాజు జయప్రకాశ్ నారాయణ వర్మ, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి, మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు శంకర్ రాజు, మండల కన్వీనర్ జోగినేని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జ్గా వెంకట్రామరాజు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జిగా నియమించినందుకు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు మరియు మా జిల్లా అధ్యక్షులు నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు ఇప్పించినందుకు సాయిలోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుతో పాటు రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ పెద్దలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను. అలాగే సుండుపల్లి మండలంలో నాకు సహకరించిన సీనియర్ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు రాచరాయుడు, మండల ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ నాయుడు, మునయ్య, ఉపాధ్యక్షుడు రెడ్డయ్య అచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు, సీనియర్ నాయకులు గోపాల్ రాజు, సత్యం నాయుడు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సుబ్బరామ రాజు, బీజేవైఎం నాయకుడు సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.

హరిజనవాడ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం ఓబనపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని హరిజనవాడ పట్ల అధికారులు వివక్షత ప్రదర్శిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. దళితవాడలో వీధిలైట్లు వెలగడం లేదని స్థానికులు గ్రామసచివాలయం కు చెందిన అధికారులు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. రాత్రిపూట గ్రామములో తిరగాలంటే భయాందోళనకు గురవుతున్నారన్నారు. వీధుల వెంబడి విషపురుగులు సంచరిస్తున్నా యన్నారు. వీధి లైట్లు వెలగడం లేదని అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఓబనపల్లి హరిజనవాడలో వీధిలైట్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఆదివారం లయన్ అశోక్ రెడ్డి తన తండ్రి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులతో కలిసి రోగులకు అన్నదానం చేశారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకులు హరినాథ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని దాత అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెల్మట్ ధరించండి ... ప్రాణాలు రక్షించుకోండి

- హెల్మట్ వాడకంపై వాహనదారులకు ట్రాఫిక్ యస్ఐ అవగహన

విశాలాంధ్ర-రాయచోటి: ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసే ప్రతి వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని పట్టణ ట్రాఫిక్ యస్ఐ యాస్ యం డి రఫీ అన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు డిఎస్పి మహబూబ్ బాష, పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి సూచనల మేరకు రాయచోటి పట్టణంలోని నేతాజీ కూడలి వద్ద శనివారం వాహనదారులకు హేల్మట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాల పై ,హేల్మట్ ధరించక పోతే జరిగే నష్టాల పై వాహనదారులకు అవగాహనా కల్పించారు. ముందుగా ట్రాఫిక్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న పొలిసు సిబ్బంది హేల్మట్ దరించి వాహనదారులను కుడా ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ యస్ ఐ రఫీ మాట్లాడుతు ప్రయాణ సమయాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణాపాయం నుండి బయటపడేందుకు హెల్మెట్ రక్షక కవచంలా ఉపయోగపడుతుందన్నారు. పట్టణంలో ప్రతి రోజు ఎదో ఒక చోట అధికంగా ద్వి చక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్యం, రాష్ డ్రైవింగ్ తోనే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పొలిసు, రోడ్డు రవాణ శాఖ అధికారులు ఎన్ని అవగాహనా కార్యక్రమాలు నిర్వహించినప్పటికి వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం చాల బాదాకరం అన్నారు. అదే విదంగా హేల్మట్ వాడకం రోడ్డు భద్రత నియమాలు పాటించే విదంగా పట్టణానికి నలువైపుల ఫ్లేక్సిలను కుడా ఏర్పాటు చేశామన్నారు. మత్తుపానియాలు సేవించి వాహనం నడిపే చోదకుడి వల్ల కుడా పాదచారులతో పాటు ఇతర వాహనదారులు కుడా ప్రమాదాలు బారిన పడి మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతి వాహనదరుడు పొలిసు వారి సూచనలను పాటిస్తూ ట్రాఫిక్ నియమాలతో పాటు హెల్మెట్ దరించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా తమ తమ గమ్యాలను చేరుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్తను కాపాడుకుంటున్న కోడలు

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని హసనాపురం పంచాయతీ గొల్లపల్లికి చెందిన పప్పిరెడ్డి రాములమ్మ 90 సంవత్సరాలు ఆమెను కోడలు పప్పిరెడ్డి తొలిచమ్మ కన్నబిడ్డల చూసుకుంటుంది.వివరాల్లోకెళితే గత ఐదుసంవత్సరాల నుంచి ఈమెకు మెంటల్గా మాటలు కాలు చేయి నడవక మంచం మీదనే అన్ని వసతులు ఉన్నాయని ఆమె ఆకలని దప్పికని ఏమి చెప్పకపోవడంతో కోడలే అన్ని సమయానికి ఆమెకు అన్ని సమకూర్తుంది ఉదయం పూట మంచి వాతావరణంలో కూర్చొని పెట్టి ఆమెకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ పెద్దవారిని మనం చూడు కంటే ఎవరు చూసుకుంటారని ప్రతి ఒక్కరూ పెద్దవారిని బాగా చూసుకోవాలని ఆమె తెలిపారు.

అప్పుల ఊబిలో పీలేరు పంచాయతీ

విశాలాంధ్ర- పీలేరు: గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అన్న సిద్ధాంతాలకు పాలకులు తీలోదకాలు ఇస్తున్నారు. ..గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అన్న సిద్ధాంతాలకు పాలకులు తీలోదకాలు ఇస్తున్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు వల్ల పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను సకాలంలో విడుదల చేయలేకపోతున్నాయి. దీంతో పంచాయితీలు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నాయి.ఇందుకు ఉదాహరణ అన్నమయ్య జిల్లా పీలేరు గ్రామ పంచాయతీ. అక్షరాల రూ. 2.75 కోట్ల బకాయిలు ఉండటంతో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు, టెండర్దారులు బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఏటా వివిధ రకాల పన్నుల ద్వారా రూ. 1.50 కోట్లు, 14 శాతం డెవలప్మెంట్ పేరుతో బిల్డింగ్ ప్లాన్ ద్వారా కోటి రూపాయలు వసూలైనట్లు పంచాయతీ అధికారి తెలిపారు. వివిధ గ్రాంట్స్ ద్వారా మరో 50 లక్షల వరకు ఖజానాకు జమ అవుతుంది. ప్రతి నెల 16 లక్షలకు పైచిలుకు జీతాలు మరో 5 లక్షలు డీజిల్,స్టేషనరీ వంటి వాటికి ఖర్చు అవుతుంది.కేంద్ర ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కింద రూ. 2కోట్లు నిధులు విడుదల చేయాల్సి ఉండగా కేవలం 20 లక్షలు విడుదల చేసింది. అయితే పంచాయతీ ఆదాయ, వ్యయాల వ్యత్యాసం పట్టించుకోని పాలకవర్గం ఇష్టం వచ్చిన రీతిలో నిధులను ఖర్చు చేసింది. దీంతో పంచాయతీ అప్పులోకి వెళ్తోంది. మరోవైపు అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయి. ఇప్పటికైనా సరైన నిర్ణయాలు తీసుకుని పంచాయతీలను అప్పుల ఊబి నుంచి తప్పించాలని స్థానిక ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

మా నాయకుడికి ఏమైనా జరిగిందో ఖబద్దార్

ఐ టిడిపి ఛాంపియన్ మణికంఠ

విశాలాంధ్ర - చెన్నూరు : చంద్రబాబు గారిని వెంటనే సూపర్ స్పెషాలిటి హస్పిటల్ లో చేర్పించి వారు కోలుకునే వరకు హాస్పిటల్ లోనే ఉంచాలని, స్కిల్ డెవలప్మెంట్ లో ఆక్రమణలు జరిగియాని గత 34 రోజులుగా రిమాండ్ లో ఉంచారని, రిమాండ్ కు పంపినప్పటి నుండి మానసికంగా హిసించి సైకో ఆనందం పొందుతున్నారని, కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా చేయడం దుర్మార్గపు చర్య అని ఐటీడీపీ ఛాంపియన్ యామల మణికంఠ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబు నాయుడు గారిని ఆరోగ్యపరంగా దెబ్బకొట్టి ప్రజాక్షేత్రంలో రానివ్వకుండా ఉండేందుకు ఈ ముఖ్యమంత్రి కుట్ర చేస్తున్నారన్నారు. 40 ఏళ్ళకు పైగా రాజకీయ జీవితం , 14 సంవత్సరాలు సీఎంగా పని చేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్ట్ చేయడమే కాకుండా సౌకర్యాలు కల్పించకుండ ఇబ్బంది పెడుతున్నారు,వారికి దీర్ఘకాలంగా ఆయనకున్న చర్మ సంబంధిత సమస్య కారణంగా వేడి నీళ్లు అందించమని కోరారు,స్కిన్ అలెర్జీ కారణంగా చంద్రబాబు నాయుడు గారు వేడి వాతావరణంను తట్టుకోలేరు,ఈ విషయం ను మొదట్లో జైలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన నిర్లక్ష్యం చేశారు, డీ హైడ్రేషన్ వల్ల అస్వస్థకు గురయ్యే వరకు ఎం చేస్తున్నారు,మా నాయకుడు నెల రోజులలో 5 కేజీ ల బరువు తగ్గడం ఆందోళన కలిగిస్తుంది,ఆయన ఆరోగ్యం క్షీణిస్తే ఎవరిది బాధ్యత టెస్టులు చేసిన డాక్టర్లు కాకుండా జైలు సూపరింటెండెంట్ హెల్త్ రిపోర్ట్ ఇవ్వడం ఏంటని అన్నారు,చంద్రబాబు నాయుడు గారికి ఇచ్చిన మందులను ఆయన పర్సనల్ డాక్టర్లు కు ఎందుకు చూపించలేదు,చంద్రబాబు గారిని తక్షణమే సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో చేర్పించాలని, వారు కోలుకునే వరకు ఆస్పత్రిలో ఉంచాలని, నిపుణుల బృదంతో నిత్యం పర్యవేక్షణ ఉంచాలని ఆయన పేర్కొన్నారు.

వంగలో సస్యరక్షణకు పురుగుల యాజమాన్యం పద్ధతి

విశాలాంధ్ర-పీలేరు: ప్రస్తుతం రాష్ట్రం లో సాగుచేస్తున్న అన్ని రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటలకు సర్వసాధారణంగా రసం పీల్చు పురుగులు (ఉదాహరణకి పచ్చదోమ, తెల్లదోమ, పేనుబంక, తామరపురుగులు, పిండినల్లి మొ?? అలాగే కాయతోలుచు పురుగులు (ఉదాహరణకి పొగాకు లద్దె పురుగు, శనగ పచ్చ పురుగు,వంగలో అయితే కొమ్మ మరియు కాయ తొలిచే పురుగులు) ఆశించి దిగుబడుల్లో చాలా వరకు నష్టం జరుగుతోందని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు అయిన బోధిషా వలి అన్నారు. పెనుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి, పీలేరు కు చెందిన ప్రకృతి వ్యవసాయ నిపుణుడైన బోధి షావలి ఆధ్వర్యంలో మూడు ఎకరాల వంగ సాగు చేయడం, ఈ తోటలో సస్యరక్షణ పద్ధతులను పాటించి అధిక మొత్తంలో పెట్టుబడిని తగ్గించడంతోపాటు నాణ్యమైన దిగుబడిని సాధించే దిశగా మరియు ఈ ప్రాంత రైతులకు ఈ పద్ధతులను పరిచయం చేసి పాటించే విధంగా చేయాలనే సంకల్పంతో వ్యవసాయం చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఇందులోభాగంగా జీవ నియంత్రణ పురుగు మందులు అయిన అజాడిరక్టిన్(100000 పీపీఎం), బవేరియా బసియానా , బాసిల్లస్ తురింజిఎన్సిస్, న్యూక్లియర్ పాలి హెడ్రోసిస్ వైరస్ ద్రావణం , మెటారైజియం వంటివి వాడడంతో పాటు పసుపు నీలం తెలుపు జిగురు అట్టలు, లింగాకర్షకు బుట్టలు సోలార్ ట్రాప్స్ లను ఉపయోగించడం జరుగుతుందన్నారు.

భౌతిక పద్ధతులు:

పసుపు, నీలి, తెలుపు రంగు జిగురు అట్టలను వాడి అన్ని రకాల పంటలని ఆశించే రసం పీల్చుపురుగులను అదుపులో ఉంచవచ్చు.2. పసుపు రంగు అట్టలకి పచ్చదోమ ,తెల్లదోమ , పేనుబంకలు అకర్షితమయి అట్టకి ఉన్న జిగురుకి పట్టుకొని చనిపోతాయి.ముఖ్యంగా కూరగాయల పంటల్లో ఎకరాకు 20-25 అట్టలని పంట కంటే కొంచెమ్ ఎత్తులో రెండు వైపులా అమర్చాలి.

3. నీలి రంగు జిగురు అట్టల కి తామరపురుగులు , ఎర్ర మరియు తెల్ల నల్లి ఆకర్షించబడతాయి. వీటికోసం కూడా ఎకరాకు 20-25 అమర్చుకోవాలి.4. ఈ జిగురు అట్టలను పంట వేసిన 15-20 రోజుల నుండి పంట తీసే వరకు అన్ని పంటల్లో వివిధ దశల్లో వాడుకోవచ్చు.

లింగాకర్షక బుట్టలు:

వివిధ పంటలనాశించే కాయతొలుచుపురుగుల నివారణకు ఈ లింగాకర్షక ఈ బుట్టలను వాడతారు. కీటకాన్ని బట్టి లింగాకర్షణ బుట్టలో వాడే ఎర (రసాయనం) మారుతుంది. కానీ బుట్టలను అన్ని రకాల పంటలకి మార్చి మార్చి వాడవచ్చు.ఈ ఎరబుట్టలను 21 రోజులకొకసారి మార్చి వాడితే బుట్టలకు మగపురుగుల్ని ఆకర్షించే సామర్థ్యం పెరుగుతుంది.ఈ లింగాకర్షక బుట్టలను పురుగులు ఆశించే దశనుండి పంటను కోసే వరకు ఉపయోగించాలి.

సోలార్ ట్రాప్.....

పంటలను నాశనం చేసే కీటకాలను నిర్మూలించేందుకు రైతులు రసాయనిక ఎరువులను, పురుగుమందులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోవడమే కాక , ప్రజలు రసాయనిక ఎరువులు వాడిన పంట దిగుబడులను తినాల్సి వస్తోంది. ఈ క్రమంలో రైతులకు నష్టాలను తగ్గించేందుకు, ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు నూతనంగా సోలార్ లైట్ ట్రాప్ పరికరం అందుబాటులోకి వచ్చింది. ఈ పరికరం పంటల సాగులో రసాయనాల వినియోగాన్ని, సాగు ఖర్చులను తగ్గిస్తుందని రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.సౌర విద్యుత్తో రాత్రి వేళల్లో వెలిగే ఎల్ఈడీ లైట్తో పాటు ప్రత్యేక టబ్బును ఏర్పాటు చేసి కీటకాలను నిర్మూలించవచ్చు. పగలంతా సౌరవిద్యుత్ను నింపుకుని ప్రత్యేక బ్యాటరీ ద్వారా రాత్రిపూట వెలుగులు విరజిమ్ముతూ ఎల్ఈడీ లైట్ పనిచేస్తుంది. ఈ వెలుగులు పురుగులను ఆకర్షిస్తాయి. లైట్ వద్దకు చేరుకున్న పురుగులు కాంతిని తట్టుకోలేక కింద ఏర్పాటు చేసిన బుట్టలో పడిపోయి చనిపోతాయి.

అహంకార పూరితమైన ప్రసంగాలు మానుకో..

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహంకారపూరితమైనటువంటి ప్రసంగాలు మానుకోవాలని వ్యక్తిగత విమర్శలు చేయడం అనేది ఒక చేతకాని పని అని, మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జనసేన నాయకుల తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహంకార పూరితమైనటువంటి ప్రసంగాలు చేస్తున్నారని అది మానుకోవడం మంచిదని, వ్యక్తిగత విమర్శలు చేయడము ఒక చేతకాని పని అని ఏదైనా ఉంటే రాజకీయంగా మాట్లాడాలని అంతేకానీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఒకరి వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడితే తమ కుటుంబ సభ్యుల వ్యక్తి గత జీవితాల గురించి మాట్లాడే అవకాశం ఉందని సీఎం జగన్మోహన్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. అంతేకాక చంద్రబాబు నాయుడు తప్పు చేయకపోతే జైలుకి ఎట్లా వెళ్తారనీ సీఎం జగన్ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నో వందల కేసులు నెత్తి మీద పెట్టుకొన్న నువ్వు ఈనాడు ఎటువంటి తప్పు చేయనటువంటి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. అసలు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు ఇప్పటి వరకు చూపలేక పోయారని ఎద్దేవా చేశారు. ఇది కేవలం సీఎం జగన్ పైశాచిక ఆనందం పొందడానికి మాత్రమే చేసినటువంటి

దుశ్చర్యని దుయ్య బట్టారు చంద్రబాబు నాయుడు గారు కచ్చితంగా మచ్చలేని చంద్రుడుగా కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు రాబోయే 2024 ఎలక్షన్స్ లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా,జనసెన పార్టీ ఇంచార్జి హసన్ బాషా, రాజంపేట పార్లమెంటరీ జనసెనా నాయకుడు రమా శ్రీనివాస్, నియోజకవర్గ జనసేనా ఆకుల వీరాంజనేయులు, జనాసేన యువజన నాయకులు షబ్బీర్ పాల్గొన్నారు.

ప్రాణాలకు ముప్పు తెచ్చే కుట్ర.. జగన్ రెడ్డి ప్లాన్

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నారా చంద్రబాబు నాయుడు ప్రాణాలకు ముప్పు తెచ్చే కుట్ర జగన్మోహన్ రెడ్డి గారు పన్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు.శనివారం తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశానుసారం రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో ప్రసిద్ధిగాంచిన హనుమంత స్వామి దేవాలయంలో స్థానిక మహిళా నాయకురాల్లతో కలిసి చంద్రబాబునాయుడుపై పెట్టి అక్రమ కేసులు ఎత్తివేయాలని గుడిలో ప్రార్థనలు జరిపారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయం నందు హనుమాన్ చాలీసా ప్రార్థనలుచేశారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ భాష మాట్లాడుతూ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చంద్రబాబును రిమాండ్ లోనే ఉంచాలని కుట్ర జగన్ మోహన్ రెడ్డి గారు పన్నుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు గారికి జీవితం ప్రమాదం అంచులో ఉందని ఒకపక్క జైల్లో కూడా భద్రత లేకుండా ఆరోగ్యం క్షీణించేలా చేసి ప్రాణహాని తలపెడుతున్నారన్నారు. ఏ తప్పు చేయని చంద్రబాబు పట్ల ఈ ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తుందన్నారు. చంద్రబాబు ఆరోగ్యం పై జైలు అధికారుల తీరు కూడా సక్రమంగా లేదన్నారు. చంద్రబాబు ఏ హాని జరిగినా కూడా జగన్మోహన్ రెడ్డి మరియు జైలు అధికారులదే బాధ్యత అన్నారు. జైలులో దోమలు ఎక్కువగా ఉన్నాయి అన్న కూడా పట్టించుకోవడం లేదన్నారు. వేడి నీళ్లు ఇవ్వడం లేదు చల్లని నీళ్లు ఇస్తున్నారని తెలిపారు. తద్వారా చర్మ సమస్యలు ఎక్కువ అవుతాయని చెప్పినా

కూడా పట్టించుకోవడం లేదన్నారు చంద్రబాబు గారు బరువు తగ్గిపోయారని అలర్జీ డిహైడ్రేషన్కు గురయ్యారని దీనివల్ల అవయవాలు దెబ్బతింటాయని చెప్పారు. కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యమని పగలు రాత్రి కష్టపడిన నాయకుడికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కక్ష పూరిత ధోరణికి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారన్నారు సకాలంలో వైద్యం కూడా అందివ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వీరభద్ర స్వామి దేవాలయ చైర్మన్ ప్రసాద్, మహిళా నాయకురాళ్లు నసీబ్ జాన్, టిఎన్టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఫరూక్, కార్యదర్శి మహేంద్ర, కిషోర్, రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు రఫీ, సుండుపల్లి ప్రజలు న్యూ ఆంధ్ర ముబారక్, కృష్ణవేణి, లలితమ్మ, సుకన్య, పాల్గొన్నారు.

కృష్ణా జలాలపై 18న జరిగే రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయండి

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో లక్ష్య అకాడమీలో కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప రూరల్ : కృష్ణా జలాలతో రాజకీయాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్, సీమ ప్రాజెక్ట్ లను అంధకారంలోకి నెట్టేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానలను విద్యార్థులు, యువకులు కలిసి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. దస్తగిరి, నగర కార్యదర్శి మైనద్దీన్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివశంకర్లు పిలుపునిచ్చారు. శనివారం కడపలోని లక్ష్య అకాడమీలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా జలాలు తెలంగాణా ఎన్నికల కోసం కేంద్రమలోని బిజెపి పార్టీ వాడుకుంటుందని అందులో భాగంగానే కృష్ణా జలాలపై కేంద్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ తెలంగాణలో ప్రధాని మోడీకి అభినందలు అంటూ భారీ సభకు తేదీలు కూడా ప్రకటించింది అన్నారు. ఇక్కడేమో మిగులు జలాల మీదే ఆధారపడిన గాలేరు నగరి,హంద్రీనివా, వెలుగోడు, బ్రహ్మం సాగర్ ప్రాజెక్ట్ లకు నీళ్లు రాకుంటే ఈ ప్రాంతం ఎడారిగా మారుతుందని మనం ఆందోళనలు చేస్తుంటే అక్కడ సభలు అంటే ఎన్నికల రాజకీయలు కాక మారేంటన్నారు. కృష్ణా జలాల వివాదంపై సుప్రీం కోర్ట్లో నడుస్తున్న కేంద్రం ఇంతా నిర్లజ్జాగా కోర్టులను కూడా లెక్క చేయక కేబినెట్లో తెలంగాణ ఎన్నికల ఆమోదం తెలపడం దారుణం అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రాజెక్ట్ లకు నీళ్లు వస్తేనే ఇక్కడ వ్యవసాయ అభివృద్ధి జరుగుతుంది, పారిశ్రామిక అభివృద్ధి

జరుగుతుంది. లేకుంటే పరిశ్రమలు కూడా రావు కాబట్టి ఇక్కడ చదువుకున్న యువత బయటి ప్రాంతాలకు ఉద్యోగాలా కోసం వలసలు వెళ్ళాలి, రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి వస్తుంది కాబట్టి యువత, విద్యార్థులు మేలుకొని కృష్ణా జలాల కోసం జరిగే ఈ పోరాటంలో భాగస్వాములై మన నీటి హక్కు సాధించావాలని కోరారు. దీనిపై నెల 18 న వైయస్సార్ ఆడిటరియంలో సదస్సు జరుగుతుందని పాల్గొనాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు సంజీవ్, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు చంద్ర, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

లాడ్జిలలో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లిలోని లాడ్జిలను శనివారం పోలీసులు విస్తృతంగా తనిఖీ చేశారు. ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ ఆడుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాలతో పాటు డిఎస్పీ కేసప్ప కు లాడ్జిలు కేంద్రంగా గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగులు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఈ దాడులు నిర్వహించినట్లు డీఎస్పీ కేశప్ప మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ.. కొందరి యువతతో పాటు మరి కొందరు జూదరులు లాడ్జిలను ఆవాసాలుగా మార్చుకొని అక్కడే ఉంటూ పెద్దఎత్తున పేకాట, బెట్టింగ్ లు ఆడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు వన్ టౌన్ టూ టౌన్ రూరల్ పోలీసులతో కలసి పట్టణంలోని అన్ని లాడ్జిలను ఏకకాలంలో సోదాలు చేపట్టి తనిఖీలు నిర్వహించామన్నారు. అయితే ఎవరు గానీ పట్టుబడలేదని పేర్కొన్నారు. క్రికెట్ బెట్టింగ్, జూదాలు ఆడుతున్నట్లు సమాచారం తెలిసిన వాళ్లు 9440796740, 9440796739, 9440796741, 9440796738, 94407967 43, 9440796742 లకు సమాచారం తెలియజేస్తే వారి పేర్లను గోపిగా ఉంచి నిందితులను పట్టుకుని కచ్చితంగా ఇస్తామని డిఎస్పి హెచ్చరించారు.

మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత

విశాలాంధ్ర-గుర్రంకొండ : మూమెంట్ ఇండియా సహకారంతో గ్రామ జ్యోతి సొసైటీ మదనపల్లి సౌజన్యంతో స్థానిక రిడో స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో జరుగుతున్న మానవ అక్రమ రవాణాపై ర్యాలీ మరియు మానవహారం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నాగమల్లు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన చేసుకోవలసిన అవసరం చాలా ఉందని తెలిపారు మానవ అక్రమ రవాణా వివిధ రూపాలలో వివిధ మార్గాలలో జరుగుతూనే ఉంటాయి ఇందులో ముఖ్యంగా పేద నిరుపేద కుటుంబ వ్యక్తులు తాత్కాలిక సంపాదన నిమిత్తం మూడవ వ్యక్తులు కల్లబొల్లి మాటలకు మోసపోతున్నారని చిన్నారులు మహిళలు ఈ ఊబిలోకి ప్రత్యక్షంగానో పరోక్షంగానో బాధితులుగ మిగిలిపోతున్నారు చిన్నపిల్లలను అక్రమ రవాణా చేసి వారి చేత సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చేపిస్తుండం చాలా బాధాకరమన్నారు. మహిళల విషయమైతే వర్ణనాతీతం ఈ ఊబిలోకి పడి నానా అవస్థలు పడి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఇది కేవలం కొంతమంది ప్రలోభ పెట్టడం వలన ఈ విధమైనటువంటి అక్రమ రవాణా జరుగుతున్నది వీటిని అరికట్టవలసిన బాధ్యత సమాజంలో విద్యార్థులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రిడో సంస్థ ప్రధాన కార్యదర్శి ఐల ఈశ్వరయ్య కళాశాల సిబ్బంది విద్యార్థులు రిడో సేవా సంస్థ వాలంటీర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పీలేరులో వాక్ ఫర్ ఫ్రీడమ్ విజయవంతం

విశాలాంధ్ర-పీలేరు: ఏ 21, మూమెంట్ ఇండియా వారి సౌజన్యంతో గ్రామ జ్యోతి సొసైటీ వారి సూచనల మేరకు షీ సంస్థ ఆద్వర్యం లో పీలేరు లో వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 14వ తేదీ పీలేరులోని వివేకానంద సర్కిల్ నుండి ఆర్.టి.సి.బస్టాండు వరకు స్వేచ్ఛ కోసం నడక అనే బహత్తర సైలెంట్ వాక్ని అని షీ సంస్థ అధ్యక్షురాలు డా.పి.వి. యెస్.లక్ష్మీ న్యాయ సలహా దారులు డా.రాయల సుధాకర రాయలు పత్రికా ముఖం గా తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మాజీ టిటిడి బోర్డు సభ్యులు జీవి శ్రీనాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోటపల్లి రోడ్డు వివేకానంద సర్కిల్ నుండి ర్యాలీ ప్రారంభమై పీలేరు క్రాస్ రోడ్స్ గాంధీ విగ్రహం వరకు సైలెంట్ వాక్నిర్వహించారు.మానవ అక్రమ రవాణాను నిర్మూలించడం ధ్యేయంగా ఈ వాక్ జరిగింది. విద్యార్థులు కార్డులను చూపిస్తూ సైలెంట్ వాక్కు చేయడం జరిగింది వి.యెస్.ఎన్. సిద్ధార్థ స్కూల్ అధినేత్రి వల్లమూడి మాధవి విద్యార్థినీ విద్యార్థులు,సాధన స్కూల్ కరస్పాండెంట్ వినుత విద్యార్థినీ విద్యార్థులు షీ సంస్థ సభ్యులు విజయవాడ నుండి వచ్చిన యోగ టీం రాధిక ఎన్నారై జయ శైలజ హర్షిని వెంకటేష్ స్వాతంత్రం కోసం మేము నడిచే నడక న్యాయం మరియు మానవ గౌరవం కోసం నడిచే నడక ఆశ మరియు పునరుద్ధరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తాం బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని మాకు తెలుసు ప్రతి ఒక్క అడుగుతో అనేక మందిని చేరుకోవడం మేము చూస్తాం ప్రతి ఒక్క అడుగుతో అనేకమంది బాధితులు రక్షింపబడటం మేము చూస్తాం ప్రతి ఒక్క అడుగుతో మేము మరిన్ని ప్రాణాలు పునరుద్ధరించడానికి చూస్తాం బానిసత్వం ఇప్పటికీ ఉంది కానీ మేము దానిని ప్రతి చోట మరెప్పటికీ రద్దు చేస్తాం ప్రస్తుత 21 శతాబ్దంలో కూడా బానిసత్వం ఇంకా ఉంది నీలాంటి మరియు నాలాంటి వ్యక్తులు వస్తువులుగా కొనబడుతున్నారు, విక్రయించబడుతున్నారు ఇదే నగరంలోని మరియు ఇదే దేశంలోని నీవంటి నా వంటి వ్యక్తులు కానీ నీవు మరియు నేను ఈరోజు ఇక్కడ ఉన్నాం 2021 లో పార్టీ నైన్ పాయింట్స్ మిలియన్ మంది ప్రజలు ఆధునిక బానిసత్వంలో జీవిస్తున్నారని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నివేదించింది వీరిలో 27.6 మిలియన్ల బలవంతపు శ్రమతో ఉన్నారు. ఇందులో 6.3 మిలియన్ మిలియన్లు బలవంతపు వాణిజ్య లైంగిక దోపిడీకి గురవుతున్నారు బలవంతపు వాణిజ్య లైంగిక దోపిడీకి గురైన వారిలో 4.9 మిలియన్ల మంది మహిళలు, బాలికలు ఉన్నారు హ్యూమన్ ట్రాక్ ఇంకో గురయ్యే బాధితులు ఏ వయసు లింగవారైనా మరియు ప్రపంచంలో ఎప్పటినుండి అయినా కావచ్చు అని యునైటెడ్ డ్రగ్స్ అండ్ క్రైమ్ క్రైమ్ కార్యాలయం తెలిపిందన్నారు. 148 దేశాల నుండి డేటాను సంకలనం చేస్తూ వ్యక్తుల అక్రమ రవాణాపై 20 20 గ్లోబల్ నివేదిక ప్రకారం మానవ క్రమ రవాణా ప్రాథమిక లక్షణాలు శ్రీ బాధితులు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన ప్రతి మూడు మంది బాధితుల్లో ఒకరు చిన్నారులే ఉన్నారు. దుబ్బలత్వం సిమెంట్ ట్రాఫికింగ్ అనేది ఒక ప్రపంచవ్యాప్తమైన నేరం ఇది వ్యక్తులతో వ్యాపారం చేయిస్తుంది మరియు వారిని లాభం కోసం దోపిడీ చేస్తుంది ఇది మూడు ప్రధానం మూలకాలను కలిగి ఉంటుంది ఉమెన్ ట్రాఫిక్ గురైన వారు హెల్ప్ లైన్ నెంబర్లను గుర్తుపెట్టుకోవాలి 1098 181 అన్నారు.